# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 2 | సంచిక : 229 | ఎడిటర్ : వి. శ్రీనివాసరావు | పేజీలు :8 | మంగళవారం 11 నవంబర్ 2025


# క్వాంటం కంప్యూటింగ్ సెంటర్‌గా ఏపీ

- బిలియన్ డాలర్ల పెట్టుబడులే లక్ష్యం
- ఏపీ క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.
- రాష్ట్రంలో రూ.లక్ష కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్
- క్వాంటం కంప్యూటింగ్‌కు ఏపీ కేంద్రంగా మారబోతోంది
- ఒక బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యం
- 1 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించడమే క్వాంటం కంప్యూటింగ్ మిషన్ అమలు లక్ష్యం
- 5 వేల మందికి పైగా నైపుణ్యం కలిగిన నిపుణులు రాష్ట్రానికి రాక
- రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ అనుసంధాన స్పేర్ వర్క్ స్టేషన్లు ఏర్పాటుకు ఆమోదం



**అమరావతి**

సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ క్యాబినెట్ ఇవాళ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రంలో రూ.లక్ష కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ఏపీ క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దాదాపు మూడున్నర గంటల పాటు సాగిన ఈ మంత్రివర్గ సమావేశంలో.. అజెండాలోని 70 అంశాలపై చర్చించారు. క్యాబినెట్ భేటీ ముగిసిన అనంతరం సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వెల్లడించారు. క్వాంటం కంప్యూటింగ్ సంస్థలు, సాంకేతిక నిపుణులు, క్వాంటం కంప్యూటింగ్ విడిభాగాల సంస్థలకు ఏపీ కేంద్రంగా మారబోతోందని మంత్రి చెప్పారు. ఒక బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించడమే క్వాంటమ్ కంప్యూటింగ్ మిషన్ లక్ష్యమని, భారీగా స్టార్టప్‌లు రాష్ట్రానికి వస్తాయని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. దాదాపు లక్ష కోట్ల పెట్టుబడులు వచ్చే ప్రతిపాదనలను ఏపీ క్యాబినెట్ ఆమోదం క్వాంటం కంప్యూటింగ్ విధానానికి క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ నేషనల్ క్వాంటం మిషన్‌తో మేధావులను అనుసంధానించుకుంటూ సాగే విధానం క్వాంటం కంప్యూటింగ్ - మిగతా3లో



# జగన్ అందుకే అసెంబ్లీకి రావడం లేదు

**వైకాపా పాలనలో రాష్ట్రం సర్వనాశనమైంది**

**“కొంతమంది దుర్మార్గులు, రాజకీయాలకు అర్థం తెలియనివారు గత ప్రభుత్వంలో ప్రభువులయ్యారు.**

**గత పాలకుడికి అధికారం తెలుసు తప్ప.. పరిపాలన తెలియదు**

**ఏపీ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు**

**అనపర్తి రూరల్:**

గత వైకాపా పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని ఏపీ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు మండిపడ్డారు. అప్పట్లో రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగిందని దుయ్యబట్టారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం పెడపర్తిలో రామలింగేశ్వర స్వామి ఆలయంలో 41 రోజుల పాటు నిర్వహిస్తున్న మహాకోటి బిల్వార్చన, కోటి కుంకుమార్చన, రుద్రయాగ, చండీయాగ, నవగ్రహ యాగాల్లో అయ్యన్న సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యన్న మీడియాతో మాట్లాడుతూ.. “కొంతమంది దుర్మార్గులు, రాజకీయాలకు అర్థం తెలియనివారు - మిగతా3లో

# అమరావతి-విశాఖ ఎకనామిక్ రీజియన్



- సీఎం చంద్రబాబు కీలక సమీక్ష
- విశాఖ కేంద్రంగా భారీ ఎకనామిక్ రీజియన్
- రాష్ట్రాన్ని గ్రోత్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని చంద్రబాబు వెల్లడి
- శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకు ఈ ప్రాంతం విస్తరణ
- ఆర్థిక మాస్టర్ ప్లాన్ రూపకల్పనపై అధికారులతో చర్చ
- సమావేశానికి హాజరైన సీఎస్, పలువురు ఉన్నతాధికారులు

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌ను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా అమరావతి–విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారించారు. సోమవారం సచివాలయంలో ఆయన ఈ అంశంపై ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. విశాఖపట్నాన్ని కేంద్రంగా చేసుకుని రాష్ట్రానికి ఒక ప్రధాన గ్రోత్ హబ్ ను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది. ఈ సమీక్షలో భాగంగా శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకు ఉన్న జిల్లాలను కలుపుకొని ‘సమగ్ర విశాఖ ఎకనామిక్ రీజియన్’ను - మిగతా3లో



## భారత్ చుట్టూ ఉగ్రవాద విస్తరణకు పాక్ కుట్ర

- సరిహద్దులకు కొన్నికిలోమీటర్ల దూరంలో ఉగ్రస్థావరాల ఏర్పాటుకు సన్నాహాలు
- ఆపరేషన్ సిందూర్ తర్వాత వేగవంతమైన కార్యకలాపాలు
- సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను పెంచిన నిఘా వర్గాలు

# 19న పుట్టపర్తికి ప్రధాని మోదీ రాక

**సత్యసాయి మహాసమాధి దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించండి**

**సత్యసాయిబాబా శత జయంతి వేడులపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**



**అమరావతి**

శ్రీసత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 19న పుట్టపర్తికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ, 22వ తేదీన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రానున్న నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రాష్ట్రపతి సహా వివిధ ప్రముఖులు హాజరుకానున్న దృష్ట్యా ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సత్యసాయిబాబా జయంతి వేడుకల నిర్వహణపై సచివాలయంలో మంత్రులు, సీఎస్ విజయానంద్, అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. పుట్టపర్తికి ప్రముఖులు రానున్న నేపథ్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని, పట్టణాన్ని సుందరంగా అలంకరించాలని సీఎం సూచించారు. ఏర్పాట్ల పర్యవేక్షించేందుకు మంత్రుల కమిటీ పుట్టపర్తిలో పర్యటించాలని ఆదేశించారు. శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందుకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేశారు. సత్యసాయిబాబా మహాసమాధి దర్శన నిమిత్తం పుట్టపర్తి నిలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు - మిగతా3లో



## కర్ణాటకలో సీఎం మార్పు?

- సిద్ధరామయ్యకు అపాయింట్‌మెంట్ ఇవ్వని కాంగ్రెస్ అధిష్ఠానం!
- కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై జోరుగా ప్రచారం
- కాంగ్రెస్ పెద్దలతో సమావేశమయ్యేందుకు సమయం కోరిన సిద్ధరామయ్య
- ఆ సమావేశం అవసరం లేదన్న కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం

# గోడౌన్లు సిద్ధం చేయాలి



- ధాన్యం కొనుగోలుపై మంత్రి నాదెండ్ల సమీక్ష...
- రైస్ మిల్లర్లతో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్ష
- ఖరీఫ్ ధాన్యం నిల్వ కోసం గోడౌన్లు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం
- మొత్తం 34 లక్షల మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం నిల్వకు ఏర్పాట్లు
- డ్రైయర్లు ఉన్న మిల్లులకే ప్రాధాన్యత ఇవ్వాలని సూచన
- గోడౌన్ల వద్ద నిఘా కోసం ఏఐ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశం
- మిల్లర్లు 1:2 నిష్పత్తిలో బ్యాంక్ గ్యారంటీలు సమర్పించాలని స్పష్టం

**అమరావతి**

2025%-%26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు, కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) నిల్వపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ధాన్యం సేకరణ అనంతరం బియ్యాన్ని నిల్వ చేసేందుకు అవసరమైన గోడౌన్లను ముందుగానే సిద్ధం చేసుకోవాలని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలోని తన ఛాంబరులో రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత ఏడాది కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తూ ధాన్యం కొనుగోళ్లలో చారిత్రాత్మక విజయం సాధించిందని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో ఈ సీజన్‌లో కూడా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖకు 20 లక్షల మెట్రిక్ టన్నులు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా -

## బీహార్‌లో రెండో దశ పోలింగ్‌కు సర్వం సిద్ధం

- భద్రత కట్టుదిట్టం
- మొదటి దశలో 121 స్థానాల్లో పోలింగ్
- మిగిలిన 122 స్థానాలకు రెండో దశలో పోలింగ్
- పోలింగ్ నేపథ్యంలో అధికారులు కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లు
- మొత్తం 4 లక్షల మంది పోలీసులు, పారా మిలిటరీ బలగాలు




# ఏపీ, రాజస్థాన్ ప్రమాదాలను సుమోటోగా స్వీకరించిన 'సుప్రీం'

ఇటీవల ఆంధ్రప్రదేశ్, ఏపీలో ఘోర రోడ్డు ప్రమాదాలు జరిగిన విషయం తెలిసిందే. రాజస్థాన్‌లో రోడ్డు ప్రమాదంలో ఈ ఘటనలో 15 మంది ప్రాణాలు కోల్పోయారు. ఏపీలో బస్సు దహనమై మరో 19 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. రెండు ఘటనలను సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించింది. జస్టిస్ జేకే మహేశ్వరి, విజయ్ విష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం జాతీయ రహదారుల భద్రతపై ఆందోళన వ్యక్తం చేసింది. రాజస్థాన్‌లోని జాతీయ రహదారులపై ఉన్న ధాబాలు, ఇతర సంస్థల సంఖ్యను వివరిస్తూ రెండువారాల్లోగా వివరణాత్మక స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేయాలని భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ని ఆదేశించింది. రహదారి పరిస్థితులపై నివేదికను కూడా ఇవ్వాలని చెప్పింది. ఈ కేసులో సీనియర్ న్యాయవాది ఏఎస్ నాదకర్ణిని అమికస్ క్యూరీగా నియమించిన ధర్మాసనం.. స్టేటస్ నివేదికను దాఖలు చేయడానికి రాజస్థాన్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని పార్టీగా చేర్చాలని ఆదేశించింది. రాజస్థాన్ ప్రభుత్వం తరఫున హాజరైన అదనపు అడ్వకేట్ జనరల్ శివ్ మంగళ్ శర్మ.. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కోర్టుకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. అలాగే, కర్నూలు రోరడ్డు ప్రమాదాన్ని సైతం కోర్టు పరిగణలోకి తీసుకుంది. జాతీయ రహదారి భద్రత, రోడ్డు పక్కన ఉన్న నిర్మాణాల నియంత్రణ కోసం సమన్వయ విధానం అవలంభించడానికి ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని పార్టీగా చేయాలని ఆదేశించింది. దేశంలో రోడ్డు ప్రమాదాలు ఆందోళన రేకెత్తిస్తున్నాయి. నిత్యం వందల సంఖ్యలో ప్రమాదాలు జరుగుతుండగా.. ఇందులో ప్రయాణికులకు ప్రాణసంకటంగా మారాయి. తీ క్రమంలో సుప్రీంకోర్టు ప్రమాదాలపై దృష్టి సారించింది. నేషనల్ హైవేలపై ప్రమాదాలు కేవలం డ్రైవింగ్ లోపాలు మాత్రమే కాకుండా.. అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వల్ల జరుగుతున్నట్లుగా కోర్టు పేర్కొంది. ఈ క్రమంలో ఈ వ్యవహారంపై ద్విసభ్య ధర్మాసనం స్పందించింది. రోడ్ల పక్కన అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన దాబాలు, టీ దుకాణాలు, లారీ పార్కింగ్ కేంద్రాలు ప్రమాదాలకు కారణమని పేర్కొంది. అదే సమయంలో రహదారుల నిర్వహణలో కాంట్రాక్టర్లు, స్థానిక అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నట్లుగా పేర్కొంది. రోడ్లపై గుంతలు, లైటింగ్ లేకపోవడం, రోడ్డు పక్కన సరైన రక్షిత గోడలు లేకపోవడం వల్లే ప్రమాదాల తీవ్రత మరింత పెంచుతున్నట్లుగా అభిప్రాయపడింది. ఈ క్రమంలోనే ఏపీ, రాజస్థాన్ ప్రమాదాలపై సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకొని విచారణ చేపట్టింది. ఇందులో భాగంగా రహదారుల పరిస్థితిపై, భద్రతా చర్యలు, ప్రమాదాలకు కారణాలపై పూర్తి నివేదికను ఇవ్వాలని ఆదేశించింది. రోడ్ల పక్కన అనుమతి లేకుండా ఉన్న దాబాలు, హొటళ్లు, వర్క్‌షాప్‌లు ఎన్ని ఉన్నాయో సమగ్రంగా సర్వే చేయాలని ఆదేశించింది. రహదారుల నిర్మాణం, నిర్వహణ విషయంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారా? లేదా? అన్న అంశంపై సైతం దృష్టి సారించింది. ప్రమాణాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. రోడ్ల నిర్వహణ అనేది నిర్మాణ మాత్రమే కాదని.. ప్రజల భద్రతకు సంబంధించిందని ధర్మాసనం స్పష్టం చేసింది.



# అన్ని విద్యాసంస్థల్లో వందేమాతరం తప్పనిసరి.. యూపీ సీఎం ప్రకటన

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థల్లో ఇక నుంచి వందేమాతరం గేయాలాపనను తప్పనిసరి చేస్తున్నట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలలో వందేమాతరం పాడటం తప్పనిసరి చేస్తున్నట్లు పేర్కొన్నారు. గోరఖ్‌పూర్‌లో 'ఏక్తా యాత్ర' పేరుతో నిర్వహించిన సామూహిక వందేమాతరం గేయాలాపన కార్యక్రమంలో ఆయన ఈ మేరకు ప్రకటన చేశారు. విద్యాసంస్థల్లో జాతీయ గీతాలాపన చేయడంవల్ల విద్యార్థుల్లో చిన్నప్పటి నుంచే దానిపై గౌరవం, దేశభక్తి ఏర్పడుతాయని ప్రకటనలో పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన 'వందేమాతరం' గేయానికి నవంబర్ 7తో 150 ఏళ్లు పూర్తయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించారు. కాగా ఈ గేయాన్ని 1875 నవంబర్ 7న కించంద్ర ఛటర్జి రాశారు. ఈ గేయం తొలిసారి ఛటర్జి రాసిన 'ఆనంద్ మఠ్' నవలలో ప్రచురితమైంది. శుక్రవారం ఢిల్లీలో నిర్వహించిన వందేమాతరం 150 ఏళ్ల స్మారకోత్సవంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. వందేమాతరం గేయం ఒక స్వప్నం, ఒక సంకల్పం, ఒక మంత్రమని అన్నారు. ఈ శబ్దం ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని, భవిష్యత్తుకు సరికొత్త భరోసా ఇస్తుందని పేర్కొన్నారు.



# మా డీప్‌ఫేక్ ఫొటోలూ చూశాం ఏఐ దుర్వినియోగంపై సీజేఐ

**ఢిల్లీ:** ఈ ఆధునిక సాంకేతిక యుగంలో చాలా మంది ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్యల్లో డీప్‌ఫేక్ ఒకటి. వాయిస్ క్లోనింగ్, డీప్‌ఫేక్, చాట్‌బాట్ ఫిషింగ్ వంటి టూల్స్, యాప్స్‌ను ఉపయోగించి దీని ద్వారా సైబర్ నేరగాళ్లు తేలికగా మోసాలకు పాల్పడుతున్నారు. ఈ డీప్‌ఫేక్ ఫొటోలపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ సైతం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఏఐ దుర్వినియోగం న్యాయవ్యవస్థపై కూడా పెరుగుతుండడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఎందరో న్యాయమూర్తులు, న్యాయవాదుల మార్ఫింగ్ చిత్రాలు కూడా తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఏఐ దుర్వినియోగం విషయంలో న్యాయవాదులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సాధారణ ఏఐకి, జెన్ ఏఐకి మధ్య చాలా వ్యత్యాసముందని..జెన్ ఏఐని న్యాయవ్యవస్థలోకి వస్తే అది ఉనికిలో లేని చట్టాలను కూడా రూపొందిస్తుందని న్యాయవాది కార్తికేయ రావల్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. దీని వల్ల న్యాయ వ్యవస్థలో అస్పష్టత నెలకొంటుందని.. కాబట్టి న్యాయ సంస్థలలో జనరేటివ్ ఏఐ వినియోగాన్ని నియంత్రించడానికి మార్గదర్శకాలను రూపొందించేలా ఆదేశాలు జారీ చేయాలని సుప్రీం కోర్టును కోరారు. దీనిపై విచారణ జరిపిన జస్టిస్ బి.ఆర్. గవాయ్ ధర్మాసనం సోషల్ మీడియాలో తమ డీప్ ఫేక్ ఫొటోలు కూడా ఉండడం చూసి ఆందోళనకు గురైనట్లు పేర్కొంది. ఈ కేసుపై విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.



ఏఐ అనేది మనిషి మెదడు లాగా ఆలోచించి, నేర్చుకుని, సమస్యలు పరిష్కరించే టెక్నాలజీ. కానీ జనరేటివ్ ఏఐ కేవలం మనం అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పడమే కాకుండా కొత్త విషయాలను సృష్టిస్తుంది. దానికి ఒక్క మాట చెప్పగానే ఎటువంటి సమాచారం ఇవ్వకపోయినా కథలు రాస్తుంది. ఫొటోలు, వీడియోలు రూపొందిస్తుంది. పాటలు కంపోజ్ చేస్తుంది. ఎటువంటి కొత్త విషయాలనైనా సొంతంగా సృష్టించగలుగుతుంది.

# ఐదేళ్ల విరామం తర్వాత భారత్-చైనా మధ్య ఫ్లైట్ సర్వీస్

చైనా ఈస్ట్రన్ ఎయిర్‌లైన్స్ సంస్థ ఆదివారం షాంఘై-ఢిల్లీ విమాన సర్వీసును ప్రారంభించింది. 95 శాతం ఆక్యుపెన్సీతో ఈ విమానం నడిపింది. ఐదేళ్ల విరామం తర్వాత భారత్‌కు నేరుగా విమాన సర్వీసులను నడుపుతున్న చైనా తొలి విమానయాన సంస్థగా ఈస్ట్రన్ ఎయిర్‌లైన్స్ నిలిచింది. ఎంయూ 563 విమానం.. 248 మంది ప్రయాణికులతో షాంఘైలోని పుడాంగ్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయల్దేరింది. భారత్‌కు చెందిన ఇండిగో సంస్థ సోమవారం నుంచి ఢిల్లీ-గువాంగ్‌ఝౌకు విమాన సర్వీసులను నడపనుంది. షాంఘై-ఢిల్లీ మార్గం అత్యంత కీలకమైనది. ఈ నూతన విమాన సర్వీసువల్ల రెండు దేశాల మధ్య వాణిజ్య, ఆర్థిక, సాంస్కృతిక సంబంధ రాకపోకలు పెరుగుతాయని చైనా అధికారిక 'గ్లోబల్ టైమ్స్' పత్రిక పేర్కొంది. కొవిడ్-19 మహమ్మారి కారణంగా 2020లో రెండు దేశాల మధ్య విమాన సర్వీసులు నిలిచిపోయాయి. ఆ తర్వాత కరోనా ప్రభావం తగ్గినా తూర్పు లద్దఖ్‌లో ఉద్రిక్తతలవల్ల విమాన సర్వీసుల పునరుద్ధరణ సాధ్యం కాలేదు. ఈ క్రమంలో నవంబర్ 26న రెండు దేశాల మధ్య విమాన రాకపోకలు తిరిగి ప్రారంభమయ్యాయి. నాడు కోల్‌కతా నుంచి బయల్దేరిన ఇండిగో విమానం గువాంగ్‌ఝౌలో దిగింది.




## భారత్ చుట్టూ ఉగ్రవాద విస్తరణకు పాక్ కుట్ర



భారత్ చుట్టూ ఉగ్రవాదాన్ని విస్తరించేందుకు పాకిస్థాన్ కుట్రలు పన్నుతుందని భారత నిఘా వర్గాలు వెల్లడించాయి. ఇందుకోసం భారత సరిహద్దు దేశాలైన నేపాల్, బంగ్లాదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఉగ్ర నివాసాలు, శిక్షణ కేంద్రాలను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. బంగ్లాదేశ్, నేపాల్ సరిహద్దులకు కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉగ్ర స్థావరాల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు భారత ఇంటెలిజెన్స్‌ను ఉటంకిస్తూ ఆంగ్ల మాధ్యమ వార్తా సంస్థలు పేర్కొన్నాయి. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఈ కార్యకలాపాలు మరింత వేగవంతమైనట్లు తెలుస్తోంది. ఉగ్రవాద శిక్షణ పొందే వారి కోసం బంగ్లాదేశ్, నేపాల్‌లోని పలు ప్రాంతాల్లో కొత్త శిక్షణ శిబిరాలు, నివాస సముదాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. సరిహద్దులోని రాష్ట్రాల్లో ఇటీవల ఉగ్రవాద సంస్థలకు చెందిన వారిని అరెస్టు చేయగా, వారి విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను పెంచినట్లు నిఘా వర్గాలు తెలిపాయి. పొరుగు దేశాల్లో విదేశీ నిధులతో ఏర్పాటవుతున్న పలు ప్రాజెక్టులపై కూడా నిఘా ఉంచినట్లు పేర్కొన్నాయి. లష్కరే తోయిబా, జైష్ ఏ మహమ్మద్ వంటి ఉగ్రవాద సంస్థలు నేపాల్‌లో తమ సంస్థలను విస్తరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. ఆల్-ఖైదా, ఐసిస్ గత ఐదు నెలలుగా బంగ్లాదేశ్‌లో తమ కార్యకలాపాలను విస్తరించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశాయని తెలిపాయి. ఇందులో భాగంగా పాక్‌లోని పలు ప్రాంతాల నుంచి బంగ్లాదేశ్‌కు, నేపాల్‌కు నిరంతర వలసలు కొనసాగుతున్నట్లు పేర్కొన్నాయి. ఆయా దేశాల్లో ఉగ్రవాద శిబిరాల నిర్మాణాలకు, నిర్వహణకు అవసరమైన నిధులను టర్కీ సమకూరుస్తున్నట్లు సమాచారం. ఢాకాలోని జమాత్-ఈ-ఇస్లామీ కార్యాలయం పునరుద్ధరణకు టర్కీ నిఘా సంస్థ నిధులు సమకూర్చినట్లు కూడా ఈ నిఘా వర్గాలు వెల్లడించాయి.

## కర్ణాటకలో సీఎం మార్పు?



**ఢిల్లీ:** ముఖ్యమంత్రి మార్పు ఊహాగానాల నేపథ్యంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని సమాచారం. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఉంటుందనే ప్రచారం కొంతకాలంగా జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీ.కె. శివకుమార్ బెంగళూరు, ఢిల్లీల మధ్య పర్యటిస్తున్నారు. నవంబర్ చివరి నాటికి రాష్ట్ర రాజకీయాల్లో మార్పులు చోటుచేసుకుంటాయనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో సిద్ధరామయ్య మరోసారి ఢిల్లీకి వెళ్లనున్నారు. ఒక పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ పెద్దలతో సమావేశమయ్యేందుకు ఆయన సమయం కోరగా, ఆ సమావేశం అవసరం లేదని కాంగ్రెస్ అధిష్ఠానం ఆయనకు స్పష్టం చేసిందని తెలుస్తోంది. కేంద్ర నాయకత్వం సమయం ఇవ్వడానికి నిరాకరించినప్పటికీ, సిద్ధరామయ్య తన ప్రభుత్వంపై విశ్వాసం వ్యక్తం చేశారు. మరో రెండున్నరేళ్లు తమ పార్టీయే అధికారంలో ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్‌కే ప్రజలు ఓటు వేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం, కర్ణాటకలో జరిగిన ఓ సభలో సిద్ధరామయ్య మాట్లాడుతూ, తన ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం ఉందని, రాబోయే రెండున్నరేళ్లూ తామే అధికారంలో ఉంటామని, తదుపరి ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌దే విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, సిద్ధరామయ్య శిబిరానికి చెందిన పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులు ఢిల్లీలో సమావేశమయ్యారు. ఆయన సోదరుడు, కొప్పల్ ఎంపీ రాజశేఖర్ హిట్నాల్ తన నివాసంలో విందు ఏర్పాటు చేశారు. ఇది పేరుకే విందు అయినా.. అంతర్గతంగా సిద్ధరామయ్య బల ప్రదర్శనగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

## బీహార్‌లో రెండో దశ పోలింగ్‌కు సర్వం సిద్ధం



బీహార్‌లో రెండో దశ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. మొదటి దశలో 121 స్థానాల్లో పోలింగ్ జరుగగా.. మిగిలిన 122 స్థానాలకు రెండో దశలో పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ దశలో మొత్తం 1302 మంది అభ్యర్థులు తమ భవితవ్యాన్ని పరీక్షించుకోనున్నారు. సుమారుగా 4 కోట్ల మంది ఓటర్లు వారి గెలుపోటములను నిర్ధారించనున్నారు. రెండో దశలో భాగంగా పశ్చిమ చంపారన్, తూర్పు చంపారన్, సీతామర్హి, మధుబని, సుపౌల్, అరేరియా, కిషన్‌గంజ్ తదితర జిల్లాల్లో పోలింగ్ జరుగనుంది. పోలింగ్ నేపథ్యంలో అధికారులు కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లు చేశారు. మొత్తం 4 లక్షల మంది పోలీసులు, పారా మిలిటరీ బలగాలను ఇందుకు వినియోగించారు. ఇప్పటికే సిబ్బంది పోలింగ్‌కు అవసరమైన సామాగ్రితో సంబంధిత బూత్‌లకు చేరుకున్నారు. తొలి దశలో మాదిరిగా ఈ దిశలో కూడా నితీశ్ సర్కారులోని పలువురు మంత్రులు, ముఖ్య నేతలు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఈ ఎన్నికల్లో మహాగఠ్‌బంధన్, ఎన్డీయే కూటమిల మధ్యనే ప్రధాన పోటీ నెలకొని ఉంది. వీరితోపాటు కొత్తగా ప్రశాంత్ కిషోర్ నేతృత్వంలోని జన్ సురాజ్ పార్టీ, లాలూ యాదవ్ పెద్దకుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ నేతృత్వంలోని జన్‌శక్తి జనతాదళ్ పార్టీ బరిలో నిలిచాయి.

## ఢిల్లీలో భారీ పేలుడు



**ఢిల్లీ:** ఎర్రకోట వద్ద భారీ పేలుడు కలకలం సృష్టించింది. ఎర్రకోట వద్ద కారులో భారీ పేలుడు ధాటికి ఐదుకార్లు ధ్వంసమయ్యాయి. పలువురికి గాయాలయ్యాయి. పేలుడుపై ఢిల్లీ అగ్నిమాపక శాఖ అధికారిక ప్రకటన సైతం చేసింది. సోమవారం సాయంత్రం ఎర్రకోట మెట్రో స్టేషన్‌లోని గేట్ నెం. 1 సమీపంలో కారులో పేలుడు సంభవించినట్లు సమాచారం అందింది. ఆ తర్వాత మూడు నాలుగు వాహనాలు కూడా అగ్నికి ఆహుతయ్యాయి'అని వెల్లడించింది. ప్రమాదంపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుంది.

# క్వాంటం కంప్యూటింగ్ సెంటర్‌గా ఏపీ

-మొదటిపేజీ తరువాయి

విడిభాగాలు తయారు చేసే సంస్థలు, నిపుణులకు కేంద్రంగా ఏపీ క్వాంటం కంప్యూటింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం వల్ల, స్టార్టప్‌లు పెద్దఎత్తున రాష్ట్రానికి వస్తాయని ఆశాభావం
1 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించడమే క్వాంటం కంప్యూటింగ్ మిషన్ అమలు లక్ష్యం
5 వేల మందికి పైగా నైపుణ్యం కలిగిన నిపుణులు రాష్ట్రానికి రాక
రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ అనుసంధాన స్పేర్ వర్క్ స్టేషన్లు ఏర్పాటుకు ఆమోదం
ప్రతి మండలంలో 20 నుంచి 30 వర్క్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని నిర్ణయం
వర్క్ స్టేషన్లను ఏర్పాటు చేసే వారికి ప్రభుత్వ ఆర్థిక సాయం
విశాఖలో పలు ఐటీ సంస్థల ఏర్పాటు ప్రతిపాదనలకు మంత్రి వర్గం ఆమోదం
విశాఖలో రియాల్టీ లిమిటెడ్.. 30 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఐటీ పార్క్ ఏర్పాటుకు ఆమోదం
విశాఖలో రహేజా సంస్థ పరిశ్రమ ఏర్పాటుకు మంత్రి వర్గం ఆమోదం
విశాఖలో రుషికొండ, కాపులుప్పాడలో పలు పరిశ్రమల ఏర్పాటుకు ఆమోదం
తిరుపతి, ఓర్వకల్‌లో పలు పరిశ్రమల ఏర్పాటుకు మంత్రి వర్గం ఆమోదం
ఓర్వకల్లు డ్రోన్ సిటీలో 50 ఎకరాల్లో డెడికేటెడ్ డ్రోన్ ఇండస్ట్రియల్ ఏర్పాటుకు ఆమోదం
బిర్లా గ్రూప్‌కు నెల్లూరులో ఫైబర్ సిమెంట్ ప్లాంట్ ఏర్పాటు కోసం భూమి కేటాయింపు
ఓర్వకల్లులో సిగాచి ఇండస్ట్రియల్ లిమిటెడ్ సింథటిక్ ఆర్గానిక్ ప్లాంట్ కోసం 100 ఎకరాల భూమి కేటాయింపు
అనకాపల్లి జిల్లాలో డోస్కో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు 150 ఎకరాల భూమి కేటాయింపు
కృష్ణా జిల్లా బాపులపాడులో 40 ఎకరాల్లో వేద ఇన్నోవేషన్ పార్క్ ఏర్పాటుకు ఆమోదం
సుగుణ గ్రూప్ ఆధ్వర్యంలో అనంతపురంలో టీఎంటీ బార్స్ తయారు చేసే ప్లాంట్ కోసం 300 ఎకరాల భూమి కేటాయింపు
అసైన్డ్ భూముల (బదిలీ నిషిద్ధ) చట్టం సవరణ బిల్లుకు ఆమోదం
అసైన్డ్ భూములను అవసరాలకోసం 99 ఏళ్లపాటు లీజుకు ఇచ్చేందుకు వీలు కల్పిస్తూ సవరణ
విమానాశ్రయ అభివృద్ధి సంస్థకు హడ్కో ద్వారా లోన్ ఇప్పించేందుకు ప్రభుత్వ హామీ ఇచ్చేందుకు ఆమోదం
కుప్పం, దగదర్తిలో విమానాశ్రయాల ఏర్పాటు కోసం వెయ్యి కోట్లు రుణం తీసుకునేందుకు హామీ ఇవ్వాలని నిర్ణయం
విశాఖలో జరగనున్న పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌కు సింగపూర్ ప్రభుత్వంతో ఒప్పందం
అమరావతిలో ఉండవల్లి వద్ద మరో పంపింగ్ స్టేషన్ నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం
పంపింగ్ స్టేషన్ నిర్మాణం కోసం ప్రపంచ బ్యాంక్, ఏడీబీ బ్యాంక్ ద్వారా రూ. 595 కోట్లు రుణం తీసుకునేందుకు పరిపాలనాపరమైన ఆమోదం
కృష్ణయ్యపాలెం, వెంకటపాలెం, పెనుమాకలో రోడ్లు, డ్రైనేజీలు, సదుపాయాల కల్పన కోసం రూ.1863 కోట్లతో కాంట్రాక్ట్ ఇచ్చేందుకు ఆమోదం
జీవిత ఖైదు పడిన ముగ్గురు ఖైదీలకు క్షమాబిక్ష ప్రసాదించే ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం
సంతమాగలూరులో 1000 ఎకరాల స్థలంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం
కర్నూలు జిల్లా హొళగుంద, ఆలూరులో 2 మెగావాట్‌ల సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం
ఏపీపీఎఫ్‌సీఎల్ కు పలు సంస్థల ద్వారా 5 వేల కోట్ల రుణాలు పొందేందుకు క్యాబినెట్ ఆమోదం
ధర్మవరంలో మెగా హ్యాండ్లూమ్ పార్క్ ఏర్పాటుకు భూమిని హ్యాండ్లూమ్ శాఖకు అద్దెకి ఇచ్చే ప్రతిపాదనకు ఆమోదం
అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులు, కౌలు రైతులకు ఆర్థిక సాయం కింద రాష్ట్రం రూ.14 వేలు, కేంద్రం రూ. 6 వేలు ఇచ్చే ప్రతిపాదనకు ఆమోదం
తిరుపతి రూరల్ వావిలాల గ్రామంలో 2 ఎకరాలను టీడీపీ పార్టీ కార్యాలయం నిర్మాణానికి లీజు ఇచ్చేందుకు ఆమోదం
ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 2.0 లో 100 ఎకరాల భూమిని ఏపీ టిడ్కోకి ఇచ్చే ప్రతిపాదనకు ఆమోదం
మచిలీపట్నం సమీపం మాచవరంలో 1.60 ఎకరాల భూమిని తెలుగుదేశం పార్టీ కృష్ణ జిల్లా శాఖకు కేటాయింపునకు ఆమోదం
నియోజకవర్గాల్లో పార్టీ కార్యాలయాలకు ఇచ్చిన భూమిని లీజు 33 నుంచి 66 లేదా 99 ఏళ్లకు పెంచే సవరణకు మంత్రివర్గం ఆమోదం రెవెన్యూ వ్యవస్థలో ఫిర్యాదులు లేకుండా పని చేయాలని సీఎం ఆదేశాలు మొంథా తుఫానులో ప్రజా ప్రతినిధులు కష్టపడి పనిచేశారని సీఎం కితాబు

# 48 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు

**విజయవాడ :** టీడీపీ ఎమ్మెల్యేల్లో 48 మంది పూర్తిగా దారి తప్పారని చంద్రబాబునాయుడు గుర్తించారు. ఎన్నిసార్లు చెప్పిన వికపోవడంతో నోటీసులు జారీ చేయాలని నిర్ణయించు కున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనకపోవడం, ప్రవర్తనలో లోపాలు ఉన్న 48 మంది ఎమ్మెల్యేలకు వెంటనే నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. తీరు మారకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సమావేశమైన సీఎం, పెన్షన్ల పంపిణీ, సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత వంటి కార్యక్రమాలపై సమీక్షించారు. ప్రజల సమస్యలను పరిష్కారానికి ఎమ్మెల్యేలు ఎంత మంది అందుబాటులో ఉంటున్నారో తెలుసుకున్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాల పరిమితి తీరిపోయే వరకూ పంపిణీ చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పెన్షన్ల పంపిణీ, సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసే కార్యక్రమాల్లో 48 మంది ఎమ్మెల్యేలు పాల్గొనకపోవడం సీఎం దృష్టికి వచ్చింది. బ్యాక్ ఆఫీసు, ప్రోగ్రాం కమిటీకి ఆదేశాలు జారీ చేస్తూ, ఆ ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చి వివరణ కోరాలని సూచించారు. వివరణ సంతృప్తికరంగా లేకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేదల సేవలో భాగంగా పెన్షన్ల పంపిణీలో మంత్రులు, ఎమ్మెల్యేలు తప్పకుండా పాల్గొనాలని సీఎం ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని, కార్యకర్తలు, ప్రజలతో మాట్లాడాలని సూచించారు. టీడీపీ కార్యకర్తలకు ఇన్సురెన్స్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో కూడా ఎమ్మెల్యేలు తప్పకుండా పాల్గొనాలి. పనిచేసిన వారందర్నీ కలుపుకుని వెళ్లాలన్నారు. ప్రతి శుక్రవారం నియోజకవర్గ టీడీపీ కార్యాలయాల్లో జరిగే ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాల్గొనాలి. పాల్గొనకపోతే పార్టీ కేంద్ర కార్యాలయం వివరణ తీసుకోవాలి ఆదేశించారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు గతంలో కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తోందన్నారు. పేదలకు ఎన్నోకష్టాల్లో ఉంటే సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకుంటారు. వారికి మంజూరు అయిన డబ్బులు కూడా ఇవ్వడానికి ఎమ్మెల్యేలకు తీరిక లేకపోతే ఇక వారికి ప్రజా సేవ చేయడానికి అర్హత ఏముంటుందన్న ప్రశ్నలు వస్తున్నాయి. సీఎం ఆర్ఎఫ్ చెక్కులకు మూడు నెలల పరిమితి ఉంటుంది. ఇష్యూ చేసిన తేదీ నుంచి మూడు నెలల పాటు చెక్కులు పంపిణీ చేయకపోవడం వల్ల అవి తిరిగి వస్తున్నాయి . కొత్తగా చెక్కులు




జారీ చేయాల్సిన పరిస్థితి వస్తోంది. ఇది సీఎంను అసహనానికి గురి చేసింది. ఇప్పటి వరకూ చూశామని ఇక పనితీరు మార్చుకోకపోతే పక్కన పెట్టాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది.

కొలిక్కొ తిరువూరు వివాదం...

తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస రావు, ఎంపీ కేశినేని చిన్ని మధ్య వివాదం చెలరేగిన సంగతి తెలిసిందే. ఇద్దరు నేతలు ఒకరిపై ఒకరు తీవ్ర ఆరోపణలు చేసుకున్నారు. ఓపెన్ గానే విమర్శలు గుప్పించుకున్నారు. ఇరువురు నేతలు మీడియాకు ఎక్కి రచ్చ రచ్చ చేశారు. వీరి మధ్య వివాదం టీడీపీలో పెను దుమారమే రేపింది. దీంతో సీఎం చంద్రబాబు ఫుల్ సీరియస్ అయ్యారు. వీరి వ్యవహారంపై ఆరా తీశారు. అసలేం జరిగిందో తెలుసుకోవాలని , దీనిపై తనకు పూర్తి నివేదిక సమర్పించాలని టీడీపీ క్రమశిక్షణ కమిటీని ఆదేశించారు చంద్రబాబు.ఆయన ఆదేశాలతో రంగంలోకి దిగింది టీడీపీ క్రమశిక్షణ కమిటీ. వర్ల రామయ్య, కొనకొళ్ల నారాయణ, పంచుమర్తి అనురాధ నేతృత్వంలోని ఈ కమిటీ.. నేతల మధ్య వివాదంపై ఆరా తీసింది. ఇరువురి నుంచి వివరణ తీసుకుంది. తిరువూరులో స్థానిక పరిస్థితులపైనా ఆరా తీశారు. ఈ అంశంపై నివేదిక రూపొందించి ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేశారు. ఆ నివేదికలో ఏముంది? అనేది ఉత్కంఠగా మారింది. నివేదిక పరిశీలించిన తర్వాత సీఎం చంద్రబాబు నిర్ణయం ఏ విధంగా ఉండనుంది, ఎవరిపైన చర్యలు ఉంటాయి అనేది పార్టీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.కాగా, తిరువూరు ఎమ్మెల్యే టికెట్ కోసం ఎంపీ కేశినేని చిన్ని 5 కోట్లు తీసుకున్నారని ఎమ్మెల్యే కొలికపూడి తీవ్ర ఆరోపణలు చేశారు. దీనికి ఘాటుగానే బదులిచ్చారు కేశినేని శివనాథ్. వైసీపీ కోవర్ట్ అంటూ కొలికపూడిపై ఎదురుదాడికి దిగారాయన.

# పర్యాటకం కోసం హోమ్ స్టే...

**తిరుపతి :** పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హోమ్‌స్టే విధానాన్ని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. దీని ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు.. పర్యాటకులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వసతి కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. అందులో భాగంగా ఔత్సాహికులు హోమ్ స్టేలు ఏర్పాటు చేసుకుని స్వయం ఉపాధి పొందేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఈ మేరకు హోమ్ స్టే ఏర్పాటు చేయడానికి సంబంధించిన మార్గదర్శకాలు జారీ చేసింది.రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని మరింత ప్రోత్సహించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. అందులో భాగంగా అనేక చర్యలు తీసుకుంటోంది. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ పుణ్య క్షేత్రాలు, పర్యాటక ప్రాంతాల్లో.. సామాన్య పర్యాటకులకూ తక్కువ ఖర్చుతో నాణ్యమైన వసతి కల్పించేందుకు ప్రభుత్వం హోమ్‌స్టే విధానం తీసుకొచ్చిన విషయం తెలిసిందే. స్థానికులతో కలిసి సొంతింట్లో ఉన్న అనుభూతిని పర్యాటకులకు కల్పించడమే లక్ష్యంగా ఈ విధానాన్ని ప్రభుత్వం తీసుకొచ్చింది. దీని ద్వారా గిరిజన, గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ విధానం అమలులో భాగంగా ఔత్సాహికులు హోమ్ స్టేలను ఏర్పాటు చేసుకునేలా దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. అందుకు సంబంధిచిన మార్గదర్శకాలు జారీ చేసింది.పర్యాటక శాఖ



మార్గదర్శకాల ప్రకారం.. హోమ్ స్టే ఏర్పాటు చేయాలనుకునే ఇంటి యజమానులు.. అక్కడే నివాసం ఉండాలి. వారు.. తమ ఇంట్లో కనీసం ఒకటి.. గరిష్ఠంగా ఆరు గదులను పర్యాటకులకు అద్దెకు ఇవ్వొచ్చు. ఇంట్లో కనీస వసతులు.. సురక్షిత మంచినీరు వంటివి అందుబాటులో ఉండాలి. శుభ్రమైన పరిసరాలు, టాయిలెట్లు ఉండాలి. ఏసీ, టీవీ, ఇంటర్నెట్, ఫర్నిచర్ వంటి వసతులతో పాటు పార్కింగ్ ప్రదేశం కూడా ఉండాలి. హోమ్ స్టేలకు వచ్చిన పర్యాటకుల వివరాలు (గుర్తింపు కార్డులు, పాస్‌పోర్ట్) నమోదు చేసుకోవాలి. అవసమైనప్పుడు అధికారులు తనిఖీలు చేసేందుకు వీలుగా అందుబాటులో ఉండేలా చూసుకోవాలి.పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించారు. ఈ నేపథ్యంలో హోమ్‌స్టే విధానానికి త్వరితగతిన అనుమతులు లభించే అవకాశం ఉంది. ఆసక్తిగల ఇంటి ఓనర్లు దరఖాస్తు చేసుకునే సమయంలో.. గుర్తింపు, చిరునామా, ఆస్తి యాజమాన్య పత్రాలు, స్థానిక సంస్థల నుంచి నిరభ్యంతర పత్రం తదితర వివరాలు సమర్పించాలి. ఈ మేరకు సంబంధిత వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. స్థానిక పర్యాటక శాఖ అధికారులను కలిసి వివరాలు తెలుసుకోవచ్చు.దరఖాస్తు తర్వాత ఆంధ్రప్రదేశ్ టూరిజం అధికారులు ఇంటిని తనిఖీ చేస్తారు. అనంతరం అప్రూవల్ సర్టిఫికెట్ ఇస్తారు. ఆ తర్వాత లైసెన్స్ మంజూరు చేస్తారు. లైసెన్స్ వచ్చిన తర్వాత.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాల ప్రకారం వసతులు కల్పించాలి. కాగా, అరకు, విశాఖపట్నం, కోనసీమ, విజయవాడ, తిరుపతి ప్రాంతాల్లో.. గిరిజన, వారసత్వ, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో హోం స్టేలను అభివృద్ధి చేయడానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ముఖ్యంగా పల్నాడు జిల్లాలో ఇప్పటికే దాదాపు 30 పర్యాటక కేంద్రాలను అధికారులు గుర్తించారు. అందులో అమరావతి ఆలయం, బౌద్ధ స్థూపం, కొండవీడు, కోటప్పకొండ, నాగార్జునకొండ, సత్రశాల, దైద, ఎత్తిపోతల తదితర ప్రాంతాలు ఇన్నాయి.=

## పుట్టపర్తికి ప్రధాని మోదీ 19న రాక

-మొదటిపేజీ తరువాయి

తీసుకోవాలని సీఎం ఆదేశించారు. వచ్చే వాహనాలకు పార్కింగ్‌తో పాటు పట్టణంలో రాకపోకల ఇబ్బంది లేకుండా చూడాలని సీఎం స్పష్టం చేశారు. బాబా మహాసమాధి దర్శనానికి ఎంత మంది భక్తులు రావచ్చునేదానిపై అంచనా వేసి అందుకు తగ్గట్లుగానే ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తుల కోసం అవసరమైన మేరకు ఆర్టీసీ బస్సులను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ముందుస్తు జాగ్రత్తగా మెడికల్ క్యాంపులు సైతం ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించారు. పుట్టపర్తిలోని వేర్వేరు ప్రాంతాల్లో 10 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు సీఎంకు తెలియజేశారు. పారిశుద్ధ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**10 రోజులు 682 రైళ్లు**

పుట్టపర్తికి వచ్చే భక్తులకు చిన్నపాటి ఇబ్బందులూ తలెత్తకుండా చర్యలు చేపట్టినట్లు అధికారులు సీఎంకు వివరించారు. పారిశుద్ధ్యం నిర్వహణకు 250 మంది సిబ్బంది, వచ్చే భక్తులకు తాగునీరు, ఆహారం, మరుగుదొడ్లు వంటి సదుపాయాలను కల్పిస్తున్నట్లు అధికారులు సీఎంకు తెలిపారు. జయంతి వేడుకల నేపథ్యంలో 65 ప్రత్యేక రైళ్లతో పాటు ఈనెల 13వ తేదీ నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు 682 రైళ్లు పుట్టపర్తికి రైల్వే శాఖ నడుతోందని వివరించారు. పుట్టపర్తి బస్ స్టేషన్ నుంచి రైల్వే స్టేషన్‌కు రోజుకు 20 బస్సులు భక్తుల రవాణా కోసం ఏర్పాట్లు చేసినట్లు అధికారులు వివరించారు. సమీక్షలో మంత్రులు సవిత, సత్యకుమార్ యాదవ్, ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, సీఎస్ విజయానంద్, అధికారులు పాల్గొన్నారు.

## అమరావతి-విశాఖ ఎకనామిక్ రీజియన్...

-మొదటిపేజీ తరువాయి

ఎలా అభివృద్ధి చేయాలనే దానిపై ప్రధానంగా చర్చించారు. ఈ ప్రాంతంలోని సహజ వనరులు, మౌలిక సదుపాయాలను వినియోగించుకుంటూ పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా ఆర్థిక ప్రగతికి బాటలు వేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ లక్ష్య సాధన కోసం ఒక పటిష్టమైన 'ఎకనామిక్ మాస్టర్ ప్లాన్' రూపొందించాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ ప్రణాళికలో ఆయా జిల్లాల ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, పెట్టుబడులకు అనువైన వాతావరణం కల్పించడం, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం, పర్యావరణ పరిరక్షణతో కూడిన సుస్థిరాభివృద్ధి సాధించడం వంటి కీలక అంశాలు ఉండాలని ఆయన సూచించారు. ఈ కీలక సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్‌తో పాటు ఆర్థిక, పర్యాటక, పారిశ్రామిక, రవాణా, ఐటీ, మున్సిపల్, వ్యవసాయ, ప్రణాళికా విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వారు తమ విభాగాల పరంగా చేపట్టాల్సిన చర్యలపై ముఖ్యమంత్రికి వివరాలు అందించారు.

## జగన్ అందుకే అసెంబ్లీకి రావడం లేదు

-మొదటిపేజీ తరువాయి

గత ప్రభుత్వంలో ప్రభువులయ్యారు. గత పాలకుడికి అధికారం తెలుసు తప్ప.. పరిపాలన తెలియదు. మూర?త్వంతో ప్రజలను ఇబ్బందులు పెట్టారు. రాష్ట్ర ఖజానాను దోచుకున్నారు. ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రాష్ట్రాన్ని కాపాడారు. అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్రంలో చిత్తశుద్ధిగా పని చేస్తుంటే వైకాపా నేతలు వక్రీకరిస్తున్నారు. జగన్ కేవలం ఓ ఎమ్మెల్యే మాత్రమే. సాధారణ ఎమ్మెల్యేకు ఇచ్చిన సమయమే జగన్‌కు ఇస్తాం. వచ్చి అసెంబ్లీలో మాట్లాడాలి. నా ఎదుట అసెంబ్లీలో 'అధ్యక్షా' అని సంబోధిస్తూ మాట్లాడటం ఇష్టం లేకే జగన్ అసెంబ్లీకి రావడం లేదు. బయట మీడియా ముందు మాట్లాడటం కాదు.. అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి. జగన్ తప్ప.. మిగతా 10 మంది ఎమ్మెల్యేలు జీతాలు తీసుకుంటున్నారు. కానీ, అసెంబ్లీకి రావడం లేదు" అని అయ్యన్నపాత్రుడు అన్నారు.

## గోడౌన్లు సిద్ధం చేయాలి




-మొదటిపేజీ తరువాయి

(ఎఫ్‌సీఐ)కు 14 లక్షల మెట్రిక్ టన్నుల చొప్పున సీఎంఆర్ బియ్యాన్ని నిల్వ చేసేందుకు గోడౌన్లను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. అనంతరం ధాన్యం మిల్లింగ్, నిల్వ ప్రక్రియలో పారదర్శకతకు పెద్దపీట వేయాలని మంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. డ్రైయర్ల సౌకర్యం ఉన్న రైస్ మిల్లులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అక్రమాలకు తావులేకుండా ప్రతి గోడౌన్ వద్ద నిరంతర నిఘా కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, జిల్లాల వారీగా రైస్ మిల్లర్లు 1:2 నిష్పత్తిలో బ్యాంక్ గ్యారంటీలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకు సుమారు 35 బ్యాంకులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, కార్యదర్శి సూరిబాబు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు. సివిల్ సప్లైస్ మేనేజింగ్ డైరెక్టర్ ఢిల్లీ రావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.

## రాళ్లవాగులో వజ్రాల వేట


**కర్నూలు :** వర్షాకాలం ప్రారంభం అయితే చాలు ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ జిల్లాల్లో వజ్రాల వేట మొదలవుతుంది. తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు ఎక్కడెక్కడి నుంచో జనాలు తరలి వస్తుంటారు. రోజుల తరబడి పొలాల్లో కూర్చుని వజ్రాల కోసం గాలిస్తుంటారు. ప్రతి సంవత్సరం కొందరికైనా వజ్రాలు దక్కుతాయి. దక్కని వారు.. వచ్చే సంవత్సరం చూసుకుందాం అని వెళ్లిపోతారు. ఇప్పుడు ఈ జాబితాలోకి మరో ప్రాంతం చేరింది. అక్కడ వజ్రాలు దొరుకుతున్నాయంటూ సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం సాగుతుండటంతో.. జనాలు తండోపతండాలుగా అక్కడకు తరలి వస్తున్నారు. మరి నిజంగానే అక్కడ వజ్రాలు దొరుకుతున్నాయా అంటే..ఆంధ్రప్రదేశ్‌లోని నల్లమల అడవిలో పారే రాళ్లవాగు ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఇక్కడ వజ్రాలు దొరుకుతున్నాయంటూ ప్రచారం సాగుతుండటంతో.. రాళ్ల వాగు కాస్త వజ్రాల వాగుగా మారింది. మరి నిజంగానే ఇక్కడ వజ్రాలు దొరుకుతున్నాయా అంటే.. ఇప్పటి వరకు డైమండ్స్ దొరికిన వాళ్లు ఒక్కరు కూడా లేదు. కానీ సోషల్ మీడియాలో ప్రచారం చూసి స్థానిక ప్రాంత ప్రజలు, పేదలు, కూలీలు తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడం కోసం రాళ్ల వాగు వద్దకు తరలి వస్తున్నారు. ఈ వాగులో వజ్రాల కోసం వేట కొనసాగుతుండటంతో రాళ్లవాగు ఇప్పుడు ఉమ్మడి కర్నూలు జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది.ఈ రాళ్ల వాగు.. మహానంది మండలంలోని గాజులపల్లె గ్రామ సమీపంలో.. నల్లమల అడవిలో ఉన్న పురాతన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం కింది భాగంలో ప్రవహిస్తూ ఉంటుంది. అయితే ఈస్వామి వారి కళ్యాణం సందర్భంగా వజ్రాలతో తలంబ్రాలు పోశారని స్థానికులు నమ్ముతారు. ఈ వజ్రాలు కాస్త.. ఆలయం క్రింద భాగంలో ప్రవహించే రాళ్లవాగులో కలిశాని.. అందుకే ఇక్కడ వజ్రాలు దొరికేందుకు అవకాశం ఉంది అంటున్నారు. అలానే ఈ రాళ్ల వాగును వజ్రాల వాగుగా పిలుస్తున్నారు. గత కొన్నేళ్లుగా ఈ వాగులో వజ్రాలు లభ్యమవుతున్నాయనే ప్రచారం ఉండేది. దీంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వజ్రాల మీద ఆశతో.. వాగు వెతుకుతున్నారు. అయితే ఎవరికి ఏ వజ్రం దొరకలేదని చెబుతున్నారు. కేవలం సుద్దరాళ్లు మాత్రమే లభిస్తున్నాయని తెలుస్తోంది.ఈ ప్రాంతం.. గాజులపల్లె రైల్వే స్టేషన్‌కు సమీపంలోనే ఉండటం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఉండటంతో మహిళలు కూడా ఎక్కువ సంఖ్యలో వస్తున్నారు. ఎవరికైనా వజ్రం దొరికిందని అనుమానం కలిగితే.. దానిని పరీక్షించేందుకు అక్కడే కొందరు వ్యక్తులు పరికరాలతో పరీక్షిస్తున్నారు. అయితే గతంలో ఒక్క రాయి పరీక్షించేందుకు 10 రూపాయలు తీసుకుంటే, ఇప్పుడు రూ.30 తీసుకుంటున్నారు. ఇక్కడ వజ్రాలు అయితే దొరకడం లేదు కానీ.. హోటళ్లు, కూల్ డ్రింక్ షాపులు, ఐస్ క్రీములు అమ్మే బండ్లకు మాత్రం మంచి వ్యాపారం జరుగుతోంది.

# సంపాదకీయం

## అమెరికాలో షట్‌డౌన్ కార్పొరేట్ ప్రయోజనాలు

ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక శక్తి అయిన అమెరికాలో, ప్రపంచ దేశాల్లో ఎక్కడా లేని విధంగా ఒక వింత సమస్య తరచుగా తలెత్తుతున్నది. అదే ప్రభుత్వ కార్యకలాపాల నిలుపుదల లేదా షట్ డౌన్. ఇలా ఎందుకు జరుగుతున్నది? అమెరికాలో ప్రభుత్వ కార్యకలాపాలు సజావుగా సాగాలంటే అవసరమైన ఖర్చు పెట్టడానికి అక్కడి పార్లమెంటు చట్టపరమైన అనుమతి కావాలి. దేశం అప్పుల పాలు కాకుండా ప్రభుత్వ దుబారా ఖర్చులను నిరోధించేందుకు 1870వ సంవత్సరంలో యాంటీ డెఫిషియన్సీ చట్టం (ఏడీఏ)ద్వారా ఈ విధానం ప్రవేశపెట్టారు. ఫెడరల్ ప్రభుత్వ కార్యకలాపాలకు నిధులందించేందుకు పార్లమెంట్ తప్పనిసరిగా ప్రతి ఆర్థిక సంవత్సరం ప్రారంభానికి ముందే బడ్జెట్ ఆమోదించాలి. అందులో విఫలమైతే, దేశంలోని పలు విభాగాల సేవలు మూసివేయబడతాయి. దీనినే ప్రభుత్వ షట్ డౌన్ అంటారు. వందమంది సభ్యులున్న సెనేట్‌లో మెజారిటీకి అవసరమైన అరవై ఓట్లు పొందలేని కారణంగా ఈ బిల్లు ఆమోదం పొందలేకపోయింది. దీంతో పాటు ఆమోదం పొందాల్సిన రిపబ్లికన్ ఫండింగ్ బిల్లుకూడా వీగిపోయింది. అందువలన అక్టోబర్ ఒకటి 2015 నుండి అమెరికాలో షట్ డౌన్ మొదలైంది. అధికార రిపబ్లికన్ పార్టీ (డోనాల్డ్ ట్రంప్), ప్రతిపక్ష డెమొక్రటిక్ పార్టీ మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఈ సంక్షోభానికి దారితీసింది. ఆరోగ్య సంరక్షణ నిధులు కొనసాగించాలని, వలస విధానాలు వంటి కీలక రాజకీయ డిమాండ్లను నిధుల బిల్లుకు జతచేయాలని డెమొక్రాట్లు డిమాండ్. డెమొక్రాట్ల పాలనలో రాష్ట్రాలకు కేటాయించిన అభివృద్ధి నిధులను నిలిపివేయడం, అలాగే ప్రభుత్వ ఉద్యోగుల్లో తనకు వ్యతిరేకంగా ఉన్న వారిని తొలగిస్తానని బహిరంగంగా ట్రంప్ బెదిరించడం ఈ షట్‌డౌన్‌కి ప్రధాన కారణాలుగా మీడియా, పరిశీలకులు చెబుతున్న విషయాలు. పాలకవర్గాలకు దేశ ప్రజలకంటే కార్పొరేట్ ప్రయోజనాలే ప్రధానంగా తెరమీదకి రావడంతో షట్‌డౌన్ దుస్థితి పదే పదే దాపురిస్తున్నది. అమెరికాలోని రెండు ప్రధాన పాలకవర్గ పార్టీలైన రిపబ్లిక్, డెమొక్రాట్ పార్టీలు రెండు పైకి నినాదాలు ఏమిచ్చినప్పటికీ ఆచరణలో కార్పొ రట్ ప్రయోజనాలే లక్ష్యంగా పని చేస్తున్నాయడంలో సందేహం లేదు. షట్‌డౌన్ కారణంగా లక్షలాది మంది ఉద్యోగులు, కార్మికులు జీతంలేని బలవంతపు సెలవులకు నెట్టివేయబడుతున్నారు. షట్ డౌన్ ఎత్తివేసిన తర్వాత వారిలో కొందరికి కొంతమేర జీతాలిచ్చే అవకాశం ఉంది. కానీ అనేక డిపార్ట్‌మెం ట్లలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు తిరిగి విధుల్లోకి తీసుకోబడినప్పటికీ షట్‌డౌన్ కాలంగా కోల్పోయిన వేతనాలు మాత్రం తిరిగి పొందడం లేదు. ఇది అడ్మినిస్ట్రేటివ్ డిఫాల్ట్ కాదు, వర్గ ప్రయోజనాల రాజకీయ కారణంగా జరిగింది. బడ్జెట్ ఆమోదించకపోవడం అనేది కార్పొరేట్ల కనుసన్నల్లో నడిచే పార్టీలకు వారి రాజకీయ కోర్కెలు తీర్చుకునే ఆయుధంగా మారింది. ఎవరు అధికారంలో ఉన్న తరచూ ఈ ఆయుధం ప్రయోగిస్తూనే ఉండటం వల్ల అనేకసార్లు ఇలాంటి షట్‌డౌన్ సంక్షోభాలు తలెత్తాయి. ట్రంప్ హయాం లో అది మరింత ప్రమాదకరంగా మారింది. అందువల్ల నేడు అమెరికాలో నేషనల్ సెక్యూరిటీ, పబ్లిక్ సేఫ్టీ, ప్రొటెక్షన్ ఆఫ్ ప్రాపర్టీ ఇబ్బందిగా మారింది. అమెరికాలో 65 నుండి 75శాతం ఉద్యోగులు, కార్మికులు ఈ నెల జీతం అయిపోయి మరుసటి నెల జీతం కోసం ఎదురు చూస్తూ జీవిస్తారు.అందువల్ల ఇంటి అద్దెలు, కరెంటు, వాటర్, గ్యాస్, నిత్యావసర సరుకులు, విద్య, వైద్యం లాంటి యుటిలిటీ బిల్స్ చెల్లించలేని స్థితికి చేరుకున్నారు. అనేకమంది ఎసెన్షి యల్ వర్కర్స్ యొక్క ఉద్యోగాలు పోవడం వల్ల వారి కుటుంబాలకు తిండి పెట్టలేక ఫుడ్ బ్యాంకులకు తరలించాల్సిన దారుణమైన పరిస్థితి వచ్చింది. అలాగే స్కిల్డ్ ప్రొఫెషనల్ కూడా రీతీఅరశీఅ స్త్రుబ%ఖు%తీసర గాను, ఉబర్ డ్రైవర్స్ గాను, లిఫ్ట్ ఆపరేటర్స్‌గాను పనిచేయాల్సి వస్తున్నది. సకాలంలో ఈఎంఐలు చెల్లించ లేకపోవడం వలన వారి సిబిల్ స్కోర్‌లు పడిపోయాయి. అలాగే రోజువారి అవసరాలకు క్రెడిట్ కార్డులు వాడి సకాలంలో ఆయా మొత్తాలను చెల్లించకపోవడం వలన, వాటిపై వడ్డీల భారం పెరిగి అప్పు మరింత పెరిగిపోతున్నది. ఉద్యోగాలు లేక జీతాలు లేక కొనుగోలు శక్తి తగ్గటం వలన అనేక పలు వ్యాపారాలు మూతపడ్డాయి. అందువలన కాఫీ షాపులలో, ఐటీ సంస్థలలో పనిచేసే తాత్కాలిక ఉద్యోగులు, అలబామా, హంట్ విల్లే ప్రాంతాలలో నివసించే వ్యవసాయ పరిశోధకులు, ఓహాయోలో ఉండే విఏ నర్సులు, కాలి ఫోర్నియాలో ఉండే ఫారెస్ట్ ఫైర్ ఫైటర్స్, టెక్సాస్‌లో ఉండే బోర్డర్ ఏజెంట్స్ లాంటి అసంఘటిత రంగ కార్మికులు ఉద్యోగాలు, జీతాలు కోల్పోయారు. అంతేగాకుండా ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్ (ఏటిసి), ట్రాన్స్‌పోర్ట్ స్టేషన్ సెక్యూరిటీ అడ్మినిస్ట్రేషన్ (టిఎస్ఎ)లలో జీతం లేకుండా పనిచేయాల్సి రావడం వలన వారిలో తీవ్ర ఒత్తిడి పెరిగింది. ఈ రంగాల్లో ఔట్‌సోర్సింగ్ స్టాఫ్‌ను తీసివేయడం వల్ల ఎయిర్ ట్రాఫిక్ జామ్స్ ఏర్పడుతున్నాయి. లాస్‌ఏంజిల్స్ లాంటి ముఖ్యమైన చోట టర్మినల్స్ మూసివేశారు. ఇలా ఉద్యోగాలు కోల్పోయిన వారు నేడు అమెరికాలో 14లక్షల వరకు ఉంటారు. వీరందరూ వాషింగ్టన్ డిసి లాంటి మెట్రోపాలిటన్ సిటీలలో 15శాతం నివసిస్తుండగా మిగతా 85శాతం వివిధ రాష్ట్రాలు, టెరిటరీలలో ఉంటున్నారు. అందువలన ఇది ప్రాంతీయ సమస్య కాదు. మొత్తం అమెరికా దేశ సమస్యగా మారింది. అంతేగాకుండా షట్ డౌన్ వల్ల ప్రభుత్వ (ఎస్ఎన్ఏపి) సప్లిమెంటల్ న్యూట్రిషన్ అసిస్టెంట్ ప్రోగ్రాంకి నిధులు సమకూర్చడం ఆపివేసింది. ఈ పథకం ద్వారా 42 లక్షల పేద ప్రజలకు అమెరికా ఫుడ్ అందిస్తూ ఆదుకుంటున్నది. ఇది దేశ జనాభాలో పది శాతం. దీనివల్ల పిల్లలు, పేదలు, ముసలివారే ఎనభై శాతం ప్రయోజనం పొందుతున్నారు. ఎస్ఎన్ఎపి పథకం ఆగిపోవడం వలన అగ్రికల్చరల్ వస్తువుల అమ్మకం దెబ్బతిన్నది. ఈ పథకం అనేది ఈబీటి (ఎలక్ట్రానిక్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్) కార్డు ద్వారా బదిలీ చేయబడి పేదలకు ఆసరాగా ఉండేది. ఇలా ఫెడరల్ ప్రభుత్వ ఉద్యోగులు, తాత్కాలిక ఉద్యోగులు తమ ఉద్యోగాలను కోల్పోయి జీతాలు లేక, పేదల ఎస్ఎన్ఏపీ పథకం ఆగిపోవడం వలన ప్రజలు డబ్బు ఖర్చు చేయలేని స్థితికి వచ్చారు. అందువల్ల రెస్టారెంట్లు, కాఫీ షాపులు, చిన్నచిన్న రిటైలర్స్, ప్రభుత్వ ఆఫీసులు, మిలటరీ బేసిన్‌లలో కస్టమర్స్ పూర్తిగా తగ్గిపోయారు. ఇది స్థానిక ప్రభుత్వాల ఆర్థిక వ్యవస్థపై పడింది. ఈషట్‌డౌన్ అమెరికా ఆర్థిక వ్యవస్థని చిన్నాభిన్నం చేసింది. దేశానికి ఊహించని నష్టాన్ని తెచ్చింది. ఇక్కడి ఆర్థిక అనిశ్చితి వల్ల ప్రపంచ స్టాక్ మార్కెట్లు, విదేశీ మార్కెట్లు తీవ్ర ఒత్తిడికి లోనయ్యాయి. అమెరికా తన దేశ బడ్జెట్ ఆమోదింప చేసుకోలేక పోవడం, ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడుదారుల విశ్వాసాన్ని దెబ్బతీ స్తున్నది. ఇది ప్రపంచ పెట్టుబడుల ప్రవాహాన్ని తగ్గిస్తుంది. అంతేకాక అనేక కీలకాంశాల సమాచారాన్ని సేకరించే సంస్థల కార్యకలాపాలు ఆగిపోయాయి. ఈ సమాచారం లేకపోవడం వల్ల ప్రపంచ బ్యాంకులతో సహా అంతర్జాతీయ సంస్థలు, ఫెడరల్ రిజర్వ్ వంటివి సరైన నిర్ణయాలు తీసుకోలేవు. షట్‌డౌన్ ఎక్కువకాలం కొనసాగితే అమెరికన్ కంపెనీలు ఖర్చులను తగ్గించుకుం టాయి. దీనివల్ల మన దేశ ఐటీ సేవల ఎగుమతులు తగ్గిపోయే ప్రమాదం ఉంది. అంతేకాకుండా అంతర్జాతీయ మార్కెట్లో అనిశ్చితి పెరిగి భారత స్టాక్ మార్కెట్లు నష్టపోవడం, రూపాయి విలువ తగ్గడం వంటి ఆర్థిక ఇబ్బందులు ఎదురు కావచ్చు. షట్‌డౌన్ ఎక్కువకాలం కొనసాగితే అమెరికా అభివృద్ధి మందగించడంతో, ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రతికూల ప్రభావం ఏర్పడుతుంది. అంతర్జాతీయ సహాయ కార్యక్రమాలు, వీసా ప్రక్రియలు వంటివి ఆగిపోవడం వల్ల విదేశీ సంబంధాలు దెబ్బతింటాయి. మిక్కిలి బాధాకరమైన ప్రభావం హెచ్1బి వీసా, గ్రీన్ కార్డ్ ప్రక్రియలో ఏర్పడిన అంతరాయం. నిధుల కొరత కారణంగా యుఎస్ కార్మికశాఖలోని ఫారెన్ లేబర్ సర్టిఫికేషన్ కార్యాలయం అన్ని కార్యకలాపాలను నిలిపివేయ డంతో, కొత్త హెచ్1బి వీసా పిటిషన్‌లు దాఖలు చేయడానికి లేదా ఉద్యోగాన్ని మార్చడానికి అవసర మైన ముందుగా లేబర్ కండిషన్ అప్లికేషన్ పై డీవోయల్ ధ్రువీకరణను పొందలేకపోతున్నారు. అందువలన హెచ్1బి వీసాల ద్వారా అత్యధికంగా లబ్ధి పొందుతున్న నైపుణ్యం గల భారతీయులు వేలాదిమంది అనిస్థితిలో చిక్కుకున్నారు. వారి ఉద్యోగ మార్పిడిలు కొత్త నియామకాలు నిరవధికంగా ఆగిపోయాయి. అదే విధంగా శాశ్వత నివాసానికి అవసరమయ్యే గ్రీన్ కార్డ్ దరఖాస్తుల ప్రక్రియ కూడా స్తంభించింది. మరి దీనికి పరిష్కార మేమిటి? షట్ డౌన్ వర్గ రాజకీయ విభేదాల ఫలితంగా వచ్చింది.


# మాడపాటి జీవితమే ఆంధ్ర ఉద్యమ చరిత్ర



మాడపాటి హనుమంతరావు ఒక వ్యక్తి కాదు. ఒక మహాసంస్థ. ఆయన జీవిత చరిత్రమే తెలంగాణ ఆంధ్రోద్యమ చరిత్ర. అందుకే ఆంధ్ర పితామహుడని పేరుపొందిన ప్రజానాయకుడు ఆయన. నాటి నిజాం రాజ్యంలోని తెలుగు వారిలో జాగృతిని కలిగించి, సామాజిక, సాంస్కృతిక రాజకీయ వికాసానికై నిరంతర కృషిచేసిన ప్రముఖుడు, బహుభాషా పండితుడు మాడ పాటి. తెలంగాణలో చైతన్యాన్ని తెచ్చిన తొలి తెలుగు నాయకునిగా ఆయన సుపరిచితుడు. ఆయన ఒక విజ్ఞాన సర్వస్వము. ఆయన బ్రిటీష్, నిజాం రాజ్యాల సరిహద్దు లలో ఉన్న ఎర్రుపాలెం వాస్తవ్యుడు కనుక నిజాం ఆంధ్రులందరిలో ముందు మేల్కొన్నాడు. తన దేశీయుల్ని మేల్కొలిపినాడు. 1904లో హనుమకొండలో శ్రీరాజరాజ నరేంద్ర ఆంధ్రభాషా నిలయంలో సన్నని జాలుగా బయలుదేరిన ఆయన ఆంధ్రో ద్యమం గోల్కొండ పత్రికలో పరిపుష్టినందుకుని, ఆంధ్రమహా సభలలో వాహినిగా ప్రవహించింది. హనుమంతరావు 20వ శతాబ్ది తొలిదశకంలో హైదరాబాద్ రాజ్యంలోని తెలుగు ప్రాంతాల్లో (నేటి తెలంగాణ) ఆంధ్రోద్యమం వ్యాప్తి చేసేందుకు కృషిచేశారు. న్యాయవాద వృత్తిని చేపట్టిన మాడపాటి, విజయవంతమైన లాయరుగా పేరుపొందారు. తీరిక సమయాలన్నిటా ఆంధ్రోద్యమానికి, తెలంగాణాలో గ్రంథాలయాల అభివృద్ధికి కేటాయించేవారు. ఆంధ్ర జన సంఘం, ఆంధ్ర మహాసభ వంటి ప్రజాసంఘాల స్థాపనలోనూ, వాటి నిర్వహణలోనూ కీలకపాత్ర వహించారు. 1885 జనవరి 22 (తారణ సంవత్సర మాఖ శుద్ధ షష్ఠి) న కృష్ణా జిల్లా, నందిగామ తాలూకా పొక్కునూరులో వెంకటప్పయ్య, వెంకట సుబ్బమ్మ దంపతులకు జన్మించారు. వీరు ఆరువేల నియోగి బ్రాహ్మణులు. ఆయన తండ్రి గ్రామాధికారిగా పనిచేసేవాడు. ఐదు సంవత్సరాల వయసులోనే తండ్రి చనిపోగా, సూర్యాపేటలో ఉద్యోగం చేస్తున్న మేనమామ దగ్గర పెరిగారు. హన్మకొండలోని ఉన్నత పాఠశాలలో చేరి మద్రాసు యూనివర్సిటీ మెట్రిక్యులేషన్ పరీక్ష ఉత్తీర్ణులు అయినారు. వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో నెలకు 40 రూపాయల వేతనంపై మీర్‌మున్షీ (హెడ్‌క్లర్క్) ఉద్యోగంలో చేశారు. ఎనిమిది సంవత్సరాలు ఆ ఉద్యోగంలో ఉండి హైదరాబాద్ కొచ్చి 'లా' పరీక్ష పూర్తిచేసి ప్రాక్టీసు పెట్టారు. వకాలత్ విడిచి పెట్టేనాటికి ఆయనకు నెలకు ఆరువందల ఆదాయం వచ్చేది. పంతులు సేవ రాజకీయ పార్టీల ద్వారా జరగ లేదు. నిర్మాణాత్మకమైన సంస్థలద్వారా జరిగింది. ఒకానొక పరాభవాగ్నిలోంచి పుట్టింది నిజాం ఆంధ్రోద్యమం. 1921 సంవత్సరం నవంబరు 12వ తేది వివేక వర్ధనీ ఉన్నత పాఠశాలలో హైదరాబాద్ హిందూ సంస్కార సభ జరుగగా, ఆ సభలో అనేక మంది ఇంగ్లీషు, ఉర్దూ, మరాఠీ భాషలలో మాట్లాడు తున్నారు. ఆంధ్ర ప్రతినిధులు మాడపాటి హనుమంతరావు, ఆలంపల్లి వెంకటరామారావు, ఇద్దరూ హైకోర్టు న్యాయవాదులు. మహారాష్ట్ర బాహుళ్యమైన సభలో తెలుగులో మాట్లాడినారు. సభలోని వారు విసుక్కున్నారు. నిరసన ప్రకటించారు. అల్లరి చేసారు. తమ వీపులు సభావేదిక వైపు తిప్పి వినమన్నారు. ఈ దుశ్చర్య, అవమానం ఆంధ్రులు భరించలేక పోయారు. ఆ రాత్రికి రాత్రే టేకుమల రంగారావు ఇంట్లో సమావేశమై కర్తవ్యం ఆలోచిం చారు. ఆంధ్రుల అభిమాన సంరక్షణ కోసం, ఆంధ్రుల వ్యక్తిత్వ నిరూపణ కోసం ఒక సంఘం స్థాపించు కోవాలని నిర్ణయించు కున్నారు. ఆ సంఘం పేరు నిజాం రాష్ట్ర ఆంధ్రజన సంఘం. అధ్యక్షుడు రావు బహదూర్ సామల వెంకటరెడ్డి, కార్యదర్శి మాడపాటి హనుమంతరావు. తరువాత మహారాష్ట్ర కన్నడ పరిషత్తులు కూడా ఏర్పాడ్డాయి. నాటి వరకు ఏ ఉద్యమమైనా నగరానికే పరిమితమై ఉండేది. ఆంధ్రులుగా గ్రామ సీమలకు వెళ్లారు. ఆంధ్రులలో ఐకమత్యం, చైతన్యం, విద్య, స్త్రీల వికాసం మొదలైన వాటికి కారకులయ్యారు. తాము మేల్కొని ఇతరులను మేల్కొలి పారు. ఆంధ్రసంఘం పెద్ద ఆశయాలతో బయల్దేరింది. గ్రామీణుల విజ్ఞానం వృద్ధి చేసి, వాళ్ళ కళ్ళు తెరిపించడానికి గ్రంథాలయాలు, రైతుల ఇక్కట్లు పోగొట్టడానికి రైతు సంఘాలు, వ్యాపార పరిస్థితులు బాగు పరచ డానికి వర్తక సంఘాలను స్థాపించింది. పటేల్–పట్వారీల జులంతో, భూస్వాముల వెట్టి చాకిరితో, అధికారుల దౌర్జన్యంతో బాధపడుతున్న నిర్భాగ్యపు ప్రజల శ్రేయస్సుకోసం పనిచేసింది. ఆంధ్ర జన సంఘం నాయకులు జిల్లాలు తిరిగి కర్తవ్య ప్రబోధం చేశారు. మాడపాటి గ్రంథాలయోద్యమం లోనూ చెప్పుకోదగ్గ కృషి సాగించారు. ఆయన తనకు సన్మానం ద్వారా లభించిన సొమ్మును కూడా గ్రంథాలయాల అభివృద్ధికే అంద జేశారు. హైదరాబాద్ లోని శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం, హనుమకొండ లోని రాజరాజ నరేంద్ర ఆంధ్ర గ్రంథాలయం కూడా ఆయన అభివృద్ధి చేసినవే. వీటిలో శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం నిజాం పాలిత తెలుగు ప్రాంతంలోని తొలి తెలుగు గ్రంథాలయంగా చారిత్రిక ప్రశస్తి పొందింది. ఆ రోజుల్లో గ్రంథాలయాలు నడ పడం అంత సులభమైన పనికాదు. నాటి ప్రభుత్వ దృష్టిలో గ్రంథాలయా లంటే విప్లవ కేంద్రాలే. అయినా పాలకులతో ఉత్తరాల ద్వారా అనుమతులు పొందారు. 4వ ఆంధ్ర మహాసభ కరీంనగర్ జిల్లా సిరిసిల్లలో 1935 సంవత్సరం జనవరి 26, 27, 28 తేదీలలో జరిగింది. గద్దె నెక్కించడమేకానీ తాను ఎక్కే స్వభావం హనుమంతరావులో లేదు. సభ్యులు పట్టుపట్టాక, పంతులు అధ్యక్ష పీఠం వహించక తప్పలేదు. అప్పుడే అక్కడే జరిగిన మహిళా సభకు పంతులు అర్ధాంగి అధ్యక్షత వహించారు. భర్త, మరొక వైపు భార్య ఒకేసారి ఒక స్థలంలో జంటగా సాగుతున్న ఆంధ్ర మహా సభకు, ఆంధ్ర మహిళా సభకు అధ్యక్షత వహించడం అపూర్వం, అపురూపం. మాడపాటి షష్టిపూర్తి ఉత్సవం 1946 ఫిబ్రవరిలో రెడ్డి హాస్టల్ ఆవరణలో మహావైభవోపేతంగా జరిగింది. దీనికి రాజ్ బహదూర్ వెంకట్రామి రెడ్డి ఆహ్వాన సంఘాధ్యక్షులు కొండా వెంకటరంగారెడ్డి కార్యదర్శి. ఇందులో పంతులుకు తులాభారం జరుపగా, సంబంధిత రూ.6400 డబ్బును ఆయన మహిళా కళాశాలకు విరాళంగా ఇచ్చారు. హనుమంతరావు బాలికల కోసం నారాయణ గూడలో స్థాపించిన పాఠశాల ఆయన స్మారక కళాశాలగా నడుస్తున్నది. బూర్గుల ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పంతులు ఉస్మానియాకు శాశ్వత సెనెటు సభ్యులుగా నియమితులైనారు. తరువాత నాలుగేళ్ళు సిండికేటు సభ్యులుగా ఉన్నారు. భారత దేశములో ప్రప్రథమ బాలికల పాఠశాలలో ఒకటైన మాడపాటి హనుమంతరావు బాలికోన్నత పాఠశాల హైదరాబాదులో నారాయణ గూడలో స్థాపించాడు. బాలికల కోసం ఆయన ఎన్నో పాఠశాలలను నెలకొల్పారు. ఆయన విద్యారంగానికి చేసిన సేవలను పురస్కరించుకొని ఉస్మానియా విశ్వ విద్యాలయం 1956లో డాక్టరేటు బిరుదు నిచ్చి సత్కరించింది. 1955లో కేంద్ర ప్రభుత్వం 'పద్మ భూషణ' బిరుదు ప్రసాదించింది. ఆ బిరుదు పొందిన తెలుగు వారిలో ఆయనే ప్రథములు. అనారోగ్య కారణాలతో ఢిల్లీ వెళ్ళలేక పోగా, మరుసటి సంవత్సరం రాష్ట్రపతి డా.బాబు రాజేంద్రప్రసాద్ హైదరాబాద్ విచ్చేసినప్పుడు బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో స్వహస్తాలతో మాడపాటికి 'పద్మ భూషణ్' బహూకరించారు. మాడపాటి మంచి కవి, రచయిత. మొత్తం పదమూడు కథలు రాశారు. వీటిలో హృదయశల్యం, రాణీసారందా, ముసలిదాని ఉసురు, నేనే, అగ్ని గుండం, నాడు నీ పంతం, నేడు నా పంతం, ఆత్మార్పణం, తప్పు, ఎవరికి, విధి ప్రేరణం అనే కథలు 'మల్లికాగుచ్ఛం' పేరుతో 1911 లో పుస్తక రూపం దాల్చాయి. మాడపాటికి రచయితగా శాశ్వత కీర్తిని అందించిన గ్రంథం 'తెలంగాణ ఆంధ్రోద్యమం'.రాష్ట్రానికి స్వాతంత్ర్యం లభించిన తరువాత 1951లో హైదరాబాద్ నగర పాలక సంఘానికి పంతులుగ తొలి మేయరుగా ఎన్నికయ్యారు. ఆ పదవికి మూడు సార్లు ఎన్నికవుతూ వచ్చారు. ఆంధ్రప్రదేశ్ విధాన పరిషత్ అధ్యక్షునిగా ఆయన ఆరేళ్ళు పదవిలో ఉండి, ఉన్నత ఆదర్శాలతో సభ్యులందరికి మన్ననలు పొందారు. మాడపాటి దూరదృష్టి, స్వార్థ రాహిత్యం, క్రమశిక్షణ, నిర్వహణలో దక్షత వంటివి కలిగిన వ్యక్తి. అందరినీ కలుపుకు పోయే లక్షణం, ఉద్వేగం లేని స్వభావం వల్ల ఆయన అజాత శత్రువుగా నిలిచారు.రాజకీయాల్లో ఆయన మితవాది, అయినా ఆయన రాజకీయాదర్శాలను వ్యతిరేకించే కమ్యూనిస్టులు కూడా ఎంతగానో గౌరవించేవారు. శాసన మండలి అధ్యక్ష పదవీ విరమణ అనంతరం విశ్రాంతి జీవితాన్ని గడుపుతూ 1970 నవంబరు 11వ తేదీన తమ 86వ ఏటా మరణించారు.

# విద్యారంగానికి బాటలు వేసిన ఆద్యుడు

దేశంలో విద్య అభివృద్ధికి తొలి బాట వేసిన విద్యాధికుడు అబుల్ కలాం ఆజాదే. ఆయన భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రిగా పని చేశాడు. నవంబర్ 11న ఆయన జన్మదినం సందర్భంగా మన దేశంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపు కుంటారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ (నవంబర్ 11, 1888– ఫిబ్రవరి 22, 1958) స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖా మంత్రి, మౌలా నా అబుల్ కలాం ఆజాద్. ఆయన అసలుపేరు 'మొహి యుద్దీన్ అహ్మద్', 'అబుల్ కలాం' అనేది బిరుదు, 'ఆజాద్' కలంపేరు. ఆలియా బేగమ్, ఖైరుద్దీన్ అహమ్మద్ లకు 1888 నవంబరు 11 న మక్కాలో జన్మించాడు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ మక్కా నగరంలో 1888 నవంబర్ 11 న జన్మించారు. ఆయన వంశస్తులు బాబర్ రోజుల్లో హేరాత్ (ఆఫ్ఘనిస్తాన్ లో ఒక నగరం) కు చెందిన వారు. ఆజాద్ ముస్లిం పండితులు/ మౌలానాల వంశం నుండి వచ్చాడు. ఆయన తల్లి అరబ్, షేక్ మహ్మద్ జహీర్ వత్రి, తండ్రి మౌలానా ఖైరుద్దీన్ ఆఫ్ఘన్ మూలాలు గల ఒక బెంగాలీ ముస్లిం. ఖైరుద్దీన్ సిపాయి తిరుగుబాటు సమయంలో భారతదేశం నుండి మక్కా వెళ్ళి అక్కడే స్థిరపడ్డాడు. 1890 లో అయన తన కుటుంబంతో కలకత్తా వచ్చాడు. ఆజాద్ సంప్రదాయ ఇస్లామిక్ విద్య అభ్యసించాడు. ఆయన విద్య ఇంట్లో సాగింది. మొదట తండ్రి పిదప ఉపాధ్యాయులు ఇంట్లోనే బోధించాడు. ఆజాద్ మొదట అరబిక్, పెర్షియన్ తరువాత తత్వశాస్త్రం, రేఖాగణితం, గణితం, బీజగణితం నేర్చుకున్నాడు. స్వీయ అధ్యయనం ద్వారా ఇంగ్లీష్, ప్రపంచ చరిత్ర, రాజకీయాలు నేర్చుకున్నాడు. ఆజాద్ మౌలానా అగుటకు కావలసిన మత శిక్షణ పొందాడు. ఆయన దివ్య ఖురాన్ పై భాష్యం రాశాడు. విదేశాల నుంచి తిరిగి వచ్చాక ఆజాద్, బెంగాల్ కు చెందిన అరవింద ఘోష్, శ్యాం సుందర్ చక్రవర్తి వంటి ప్రముఖ విప్లవకారులను కలుసుకున్నాడు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు ఉద్యమాన్ని చేపట్టాడు. విప్లవాత్మక చర్యలు బెంగాల్, బీహార్‌లకు పరిమితం అయిన విషయం ఆజాద్ కు తెలిసి రెండు సంవత్స రాలలో, మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉత్తర భారతదేశం, బాంబే లాంటి ప్రాంతాలలో రహస్య విప్లవ కేంద్రాలు ఏర్పాటుచేసాడు. ఆ సమయంలో విప్లవ వాదులు ముస్లింల విప్లవ వ్యతిరేకులుగా భావించసాగారు. ఎందుకంటే బ్రిటిష్ ప్రభుత్వం భారత దేశం యొక్క స్వాతంత్ర్య పోరాటా నికి వ్యతిరేకంగా ముస్లిం కమ్యూనిటీని ఉపయోగిస్తున్నాదని భావించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ తన సహచరు లను ముస్లింల పట్ల వారి పగను పోగొట్టటానికి ప్రయత్నిం చాడు. 1912 లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూలో ' అల్ హిలాల్' వార పత్రిక ముస్లింల మధ్య విప్లవాత్మక భావాలను పెంచడానికి ప్రారంభించాడు.



ఆజాద్ భారతీయ జాతీయ వాదం, హిందూ –ముస్లిం ఐక్యత ఆధారంగా విప్లవాత్మక ఆలోచనలతో మరో పత్రికను "అల్ బలఘ్" ప్రారంభించాడు. మౌలానా ఆజాద్, గాంధీజీ ఉప్పు సత్యా గ్రహంలో పాల్గొని 1930 లో అరెస్టు అయినాడు. ఆయనను ఒక సంవత్సరంన్నర పాటు మీరట్ జైల్లో ఉంచారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ 1940 (రాంగడ్) లో కాం గ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికై, 1946 వరకు ఆ పదవిలో ఉన్నా డు. ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణోద్యమం, ఉప్పు సత్యా గ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని 10 సంవత్సరాలపాటు జైలుశిక్ష అనుభవించాడు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత స్వాతంత్ర్య సమర ముఖ్య నాయకులలో ఒకడు. ఆయన ప్రఖ్యాత పండితుడు, కవి. 1947 ఆగస్టు 15 నుండి అంటే స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి 1958 ఫిబ్రవరి 2 వరకు కేంద్ర విద్యా శాఖ మంత్రిగా సేవలు అందించాడు. ఈయన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న అవార్డు ఇచ్చింది. అంతే కాదు ఆయన పేరిట పలు విద్యాసంస్థలు కూడా నెలకొల్ప బడ్డాయి. అబుల్ కలాం మంత్రిగా ఉన్న సమయంలో ఢిల్లీలోని ప్రసిద్ధ జామియా మిలియా ఇస్లామియా విశ్వ విద్యాలయం సహా భారతదేశం అంతటా వివిధ కళాశాలలు మరియు విశ్వ విద్యాలయాలు స్థాపించ బడ్డాయి. ఆయన సేవలకు గుర్తుగా 2008లో భారత ప్రభుత్వం ఆయన పుట్టినరోజును జాతీయ విద్యా దినోత్సవంగా నిర్ణయించింది. స్వాతంత్ర్య సమర యోధుడిగా, భారతదేశ తొలి విద్యా శాఖ మంత్రిగా పనిచేసిన అబుల్ కలాం ఆజాద్ అసలు పేరు 'మొహియుద్దీన్ అహ్మద్', 'అబుల్ కలామ్' అనేది బిరుదు.. 'ఆజాద్' అనేది ఆయన కలం పేరు. ఆయన అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పర్షియన్, బెంగాలీ తదితర భాషలలో మంచి ప్రావీణ్యత సంపాదించాడు. స్వయంగా సాహితీవేత్త అయిన ఆయన 'ఇండియా విన్స్ ఫ్రీడమ్'ను రాశాడు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మన దేశంలో విద్యావ్యవస్థ పటిష్టతకు, విద్యా వ్యవస్థను మెరుగు పరిచేందుకు అంకిత భావంతో పనిచేశాడు. చిన్నపిల్లల్లో ప్రాథమిక విద్యను ప్రోత్సహించడానికి పిల్లలను పాఠశాలల్లో చేర్పించడాన్ని ప్రోత్సహించారు. పాఠశాలలు, కళాశాలల నిర్మాణానికి జాతీయ కార్యక్రమాన్ని ప్రణాళికను రూపొందించాడు. 14 సంవత్సరాల వయస్సు వరకు పిల్లలకు ఉచిత మరియు నిర్బంధ విద్యను అందించే ఆలోచనను ఆయనే ముందుకు తెచ్చాడు. అలాగే "ప్రతి ఒక్కరూ ప్రాథమిక విద్యను పొందడం వ్యక్తి జన్మహక్కుగా పరిగణించాలి. లేదంటే పౌరులుగా తమ విధులను పూర్తిగా నిర్వర్తించలేరు" అని అబుల్ కలామ్ ప్రాథ మిక విద్య గురించి వివరించాడు. అంతే కాదు, ఆడపిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో అనేక పథకాలను తీసుకొ చ్చాడు. ఆయన మార్గదర్శకత్వం మరియు నాయకత్వంలో విశ్వవిద్యాలయ గ్రాంట్ కమిషన్ (యుజిసి)ని విద్యా మంత్రిత్వ శాఖ 1953లో స్థాపించింది. అలాగే 1951లో అబుల్ నాయకత్వంలో మొదటి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ స్థాపించ బడింది. ఆయన ఒక దూరదృష్టిగల వ్యక్తి, భవిష్యత్ సాంకేతిక నిపుణులను రూపొందించడంలో ఐఐటిల సామర్థ్యాన్ని నమ్ముతాడు. "ఈ ఇన్స్టిట్యూట్ స్థాపన దేశంలో ఉన్నత సాంకేతిక విద్య మరియు పరిశోధనల పురోగతిలో ఒక మైలురాయిగా మారుతుంది అనడంలో నాకు ఎటువంటి సందేహం లేదు" అని మౌలానా ఆజాద్ పేర్కొన్నాడు. గాంధీజీ ఆయనను భారత ప్లాటో అని, గాంధీ , నెహ్రూ ఆయనను మౌలానా, మీర్–ఎ–కారవాన్ అని పిలిచేవాడు. 1992లో భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న ఇచ్చి గౌరవించింది.

# ప్రశ్న మీది.. గొంతు నాది.

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్):

ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఎక్కడ ఏ సమస్య తన దృష్టికి వచ్చినా వెంటనే స్పందించి, సమస్య పరిష్కారం అయ్యేవరకూ పట్టువదలకుండా పనిచేయడం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నైజం. అయితే ఏ నియోజకవర్గంలోనైనా కొన్ని సమస్యలు నాయకుల దృష్టికి రాకుండానే ఉండిపోతాయి. కొన్ని సమస్యలు నాయకుల దృష్టికి తెచ్చినా పలు కారణాల వల్ల దీర్ఘకాలం పరిష్కారానికి నోచుకోవు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రిత్వ శాఖలకు సంబంధమున్న సమస్యలను పరిష్కరించుకునే విధానం తెలియక ప్రజలు, స్థానిక నేతలు ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటారు. తన దృష్టికి రాని, పరిష్కరించాల్సిన సమస్యలను లోక్ సభలో ప్రస్తావించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వినూత్న మార్గం ఎంచుకున్నారు. ప్రజా సమస్యలకు సంబంధించిన ప్రశ్నలను బహిరంగ ప్రకటన ద్వారా విద్యార్థులు, ప్రజల నుంచి ఆహ్వానించారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ప్రజలు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, "మీ ఎంపీ పార్లమెంట్లో ఏ ప్రశ్న అడగాలి?" అని పంపే ప్రశ్నల్లో ఎంపికైన వాటిని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పార్లమెంట్లో అడుగుతారు. విద్యార్థులు, ప్రజల నుంచి వచ్చిన వాటిలో ఉత్తమ ప్రజా ప్రయోజనంగల కొన్ని ప్రశ్నలను ఎంపిక చేసి, వాటిని ఏలూరు జిల్లా ప్రజల తరఫున ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ప్రస్తావిస్తారు. ప్రశ్నలు పంపించే కార్యక్రమంలో పార్లమెంట్ నియోజకవర్గంలోని విద్యార్థులతో పాటు ప్రజలు భాగస్వాములు కావాలని ఎంపీ తన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ప్రశ్నలు ఆహ్వానించటమే కాకుండా, ఎంపికైన ప్రశ్నలు రాసిన వారిని చట్టాలను రూపకల్పన చేసే భారతదేశ అత్యున్నత వ్యవస్థ అయిన పార్లమెంట్ కి ఆహ్వానించి, ఒక రోజు విజిటర్స్ గ్యాలరీలో కూర్చునే అవకాశం కల్పిస్తానని ప్రకటించారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఏలూరు పార్లమెంట్ పరిధిలోని సమస్యలు, అభివృద్ధి పనులపై ప్రశ్నలను పంపాల్సిందిగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. ప్రజలు పంపాల్సిన ప్రశ్నలను నేరుగా ఏలూరు క్యాంపు కార్యాలయ ఫోన్ నంబర్స్: 091 9618194377, 091 9885519299 నంబర్లకు వాట్సప్ ద్వారా పంపవలసిందిగా సూచించారు.



## కలెక్టర్ శ్రీధర్ కుమారుడు వివాహ వేడుకల్లో పాల్గొన్న -ఎమ్మెల్యే చిర్రి

పోలవరం, ప్రతినిధి(శుభోదయం న్యూస్):



జంగారెడ్డిగూడెంలో జరిగిన కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ కుమారుడి వివాహ మహోత్సవ కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## పోలేరమ్మ ఆవరణలో మొక్కలు నాటిన దాతలు

బిట్రగుంట(శుభోదయం న్యూస్):



బోగోలు మండలంలోని కోవురుపల్లి లో వేంచేసి ఉన్న గ్రామ దేవత పోలేరమ్మ గుడి ఆవరణలో సోమవారం కోవూరుపల్లి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి రామ్మోహన్ రెడ్డి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అనంతరం విశ్వనాథరావుపేట రామస్వామి పాలెం లోని స్మశాన వాటిక పరిసరాలను తన సొంత నిధులు వెచ్చించి జెసిపి సహాయంతో శుభ్రం చేయించాడు. కార్యక్రమంలో ఆయన వెంట తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు కోవూరు పల్లి ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రామకృష్ణ తెలుగుదేశం పార్టీ నాయకులు హిందూపూర్ భాస్కర్ రెడ్డి మాజీ సర్పంచ్ నాటక రాణి సీనయ్య, రంగయ్య తదితరులు ఉన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం

కొత్తపట్నం, (శుభోదయం న్యూస్):



కొత్తపట్నం లోని కళామందిరం వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు ఈనెల 12వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు లేకపోతు అంజిరెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ప్రజానీకం పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రతి గ్రామం నుండి నాయకులు కార్యకర్తలు పాల్గొనే విధంగా బాధ్యతలు తీసుకోవాలని తెలియజేశారు. మండలంలోని అన్ని గ్రామాల పార్టీఅధ్యక్షులు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు, జడ్పిటిసి, వైఎస్ఆర్ సీపీ నాయకులు ,యూత్ కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు అందరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఆంధ్ర నుండి తెలంగాణకు అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హెచ్చరిక

జీలుగుమిల్లి(శుభోదయం న్యూస్):

ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ సరిహద్దు ప్రాంతాలకు ఖమ్మం, సత్తుపల్లి, హైదరాబాద్, కి అక్రమంగా ఇసుక రవాణా చేసే బ్యాచ్ ఎంతటి వారైనా సహించేది లేదని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్పష్టం చేశారు. సోమవారం జీలుగుమిల్లి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడిన సమావేశంలో ఇటీవలే కాలంలో కొంతమంది అక్రమదారులు తన పేరును ఉపయోగిస్తూ ఇసుక రవాణా వంటి అనైతిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని తనకు సమాచారం అందిందని పేర్కొన్నారు. ఆంధ్ర నుండి తెలంగాణకు అక్రమంగా ఇసుక తరలిస్తే తన మన భేదం లేకుండా అలాంటి బ్యాచ్ మీద వెంటనే తగిన చర్యలు తీసుకుంటాని హెచ్చరించారు. తాను పేరు చెప్పి ఎవరు ఇసుకతో పాటు ఇతర అక్రమాలకు పాల్పడినా వెంటనే సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు.ఇసుక మాఫియాపై ఎటువంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. ఈ



కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రూప్రాంపేట శివాలయం నందు గిరిప్రదక్షిణ కార్యక్రమం





బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):

కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం బద్వేల్ పట్టణంలో రూప్రాంపేట శివాలయం నందు శ్రీ పార్వతీ సమేత రూప్రాంపేట శివాలయం నందు శ్రీ పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవము అంగరంగ వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా సాయంకాలం సమయంలో స్వామి వారి ఊరేగింపు కార్యక్రమంలో గిరిప్రదక్షిణ కార్యక్రమాలు కూడా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి ఆలయ చైర్మన్ శంకర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు వెంగల్ రెడ్డి సీఐ లింగప్ప ఎస్సై శ్రీకాంత్ ఈగ సుబ్బారెడ్డి సుధాకర్ రెడ్డి మొదలైన వారు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా పార్వతీ పరమేశ్వరుని దర్శించుకున్న రూరల్ ఎస్సై శ్రీకాంత్



బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):

కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గంలో రూప్రాంపేట శివాలయం నందు మూడవ కార్తీక సోమవారం సందర్భంగా కుటుంబ సమేతంగా శ్రీ పార్వతీ పరమేశ్వరుని దర్శించుకున్న గోపవరం మండలం ఎస్సై శ్రీకాంత్. వారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి చేసిన అభిషేక పంచామృతలను అందజేశారు. అదేవిధంగా ఆలయ



చైర్మన్ శంకర్ రెడ్డి సాలువాతో సత్కరించడం జరిగింది...

## కోడిపందాలపై మెరుపు దాడి 12 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్(శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా చింతలపూడి మండలంలోని పట్టాయిగూడెం గ్రామ పరిసరాల్లో కోడిపందాలు నిర్వహిస్తున్నారని అందిన విశ్వసనీయ సమాచారం మేరకు చింతలపూడి ఎస్ఐ సతీష్ కుమార్ తన సిబ్బందితో కలిసి దాడి నిర్వహించారు. దాడిలో 10,400 రూపాయల నగదు, 4 పందెం పుంజులు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కోడిపందాల్లో పాల్గొన్న 12 మంది పందెం రాయుళ్లను అదుపులోకి తీసుకుని, వారిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ సతీష్ కుమార్ పేర్కొన్నారు.

## విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి హరి ప్రసాద్

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):



కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం టిడిపి రాష్ట్ర కార్యదర్శి హరి ప్రసాద్ మూడవ కార్తీక సోమవారం సందర్భంగా విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ ను దర్శించుకోవడం జరిగింది.. ఆలయ అర్చకులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బద్వేల్ టిడిపి సీనియర్ నాయకులు లకిడి విజయభాస్కర్ మొదలైన వారు పాల్గొన్నారు..

## పాత్రికేయునిపై దాడిని ఖండించిన సిపిఎం

బిట్రగుంట(శుభోదయం న్యూస్):



హిందూపురం నియోజకవర్గంలో నాసిరకంగా రోడ్డును నిర్మిస్తున్నారని వార్త రాసిన ప్రజాశక్తి విలేఖరిపైఅధికారపార్టీకీచెందిననాయకులుచేసిన దాడిని బోగోలు మండల సిపిఎం శాఖ సోమవారం తీవ్రంగా ఖండించింది. విశ్వనాథరావుపేట కామ్రేడ్ కే ఎల్ నరసింహం భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిపిఎం నాయకుడు తుమ్మల వెంకయ్య మాట్లాడుతూ అధికార పార్టీ అయినంత మాత్రాన వార్తలు రాసిన పాత్రికేయునిపై అమానుషంగా దాడి చేయడం శోచనీయమన్నారు.. కూటమి ప్రభుత్వంలో పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు మీడియా హక్కులకు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెబుతూనే తన సొంత బావమరిది నియోజకవర్గంలో జరిగిన ఘటనపై ఏమి సమాధానం చెబుతారన్నారు దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు పై కార్యక్రమంలో సిపిఎం నాయకులు చల్ల నరహరి ఎస్.కె బాదుల్లా అన్వర్ భాష తదితరులు పాల్గొన్నారు

## విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కలిసిన పోలవరం ఎమ్మెల్యే - చిర్రి

పోలవరం ప్రతినిధి(శుభోదయం న్యూస్):



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ను మర్యాద పూర్వకంగా కలిసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ను సోమవారం మంగళగిరి కార్యాలయంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గంలోని పలు అభివృద్ధి అంశాలను మంత్రి లోకేష్ కి వివరించారు. గత ప్రభుత్వ కాలంలో పునర్నిర్మాణం జరగని పాఠశాల భవనాలను పునరుద్ధరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే కొయ్యలగూడెం మండల కేంద్రంలో డిగ్రీ కాలేజ్, ఫైర్ స్టేషన్, వ్యాపార సముదాయ ( కమర్షియల్ కాంప్లెక్స్) నిర్మాణానికి ప్రభుత్వం సహకరించాలంటూ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కొయ్యలగూడెం కూటమి నాయకులు దుగ్గిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నూతన కూరగాయల షాపును ప్రారంభించిన బత్తిన చిన్న

జంగారెడ్డిగూడెం, రిపోర్టర్ కిషోర్ బాబు(శుభోదయం న్యూస్):



జంగారెడ్డిగూడెం బుట్టాయిగూడెం రోడ్డు పద్మా థియేటర్ ఎదురుగా వైయస్సార్సీపి సీనియర్ నాయకులు బత్తిన చిన్న,చేతుల మీదుగా కూరగాయల షాప్ ని ప్రారంభించడం జరిగింది.అనంతరం షాపు యజమానులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

## చీల్ రోడ్ రాములు వారికి భారీగా హారతులు

బాపట్ల జిల్లా, ఉప్పాల మురళి గౌడ్(శుభోదయం న్యూస్):





బాపట్లలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా కార్తీకమాసం సందర్భంగా కర్పూరంతో రాములవారికి హారతులు ఇస్తున్న గుడి పూజారి భక్తులు ఈ సందర్భంగా ఉప్పాల మురళి మాట్లాడుతూ, భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని దీపారాధనలు చేసి కర్పూర హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు, పునర్వసు నక్షత్రం సందర్భంగా చీల్ రోడ్ కార్తీక మాసం సందర్భంగా రాములు వారి గుడి ప్రాంగణం మొత్తం దీపారాధనలతో పోరెత్తిన చీల్ రోడ్ భక్త మహాశయులు,

## జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీలో శానిటేషన్ సిబ్బందినీ ఇబ్బంది పెడుతున్న కమిషనర్ నిర్లక్ష్యంపై ప్రజలు ఆగ్రహం

ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం, రిపోర్టర్ కిషోర్ బాబు(శుభోదయం న్యూస్):



జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ పరిధిలో శానిటేషన్ కు నిధులు కొరత వలన మరియు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సరైన సౌకర్యాలు, పరికరాలు అందుబాటులో లేకపోవడంతో పాటు మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యం వల్ల పరిస్థితి మరింత దారుణంగా మారింది. వివరాల్లోకి వెళితే ం జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ రాష్ట్రంలో అత్యధిక పన్నులు వసూలు చేసే లాభదాయక పట్టణాలలో ఒకటి. అయితే, పట్టణ అభివృద్ధి దిశగా మున్సిపల్ యంత్రాంగం చూపిస్తున్న నిర్లక్ష్యం ప్రజలను విసిగిస్తోంది. ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరించేందుకు ఉపయోగించే వాహనం గత 20 రోజులుగా పాడైపోయి నిలిచిపోయినా ఇప్పటివరకు దానికి ప్రత్యామ్నాయ సదుపాయం కల్పించకపోవడంపై మున్సిపల్ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే డ్రైన్లో తీసిన పూడికలు కూడా తీయకపోవడం.ఏమిటి అని సిబంధిని అడిగితే వెహికల్ రిపేర్ లో ఉన్నాయి.కమిషనర్, చెప్పండి మాకు ఏమి తెలియదు. మునిపల్ అధికారులు చెపితేనే మేము చేస్తాము.అని.చెపుతున్నారూ.శానిటేషన్ సిబ్బందికి చెత్త సేకరణ పరికరాలు సరఫరా చేయకపోవడం, పబ్లిక్ కోసం అవసరమైన బ్లీచింగ్ పౌడర్ కూడా అందుబాటులో లేకపోవడం వల్ల పట్టణం మొత్తం దుర్వాసనతో నిండిపోయి "విషపుజ్వరాలు వచ్చేఅవకాశము ఉందని ప్రజలు వాపోతున్నారు.మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలోనే చెత్త వాహనాలను నిలిపి ఉంచి వాటిని మరమ్మతు చేయకపోవడం స్థానికులలో అనేక అనుమానాలకు దారితీస్తోంది.రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఇప్పటికైనా అధికారులు చురుకుదనం ప్రదర్శించి శానిటేషన్ కార్మికులకు అవసరమైన పరికరాలు, వాహనాలు, శుభ్రతా సదుపాయాలు కల్పిస్తే మాత్రమే పట్టణం ఈ దుర్వస్థితి నుంచి బయటపడగలదనిప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## అంగరంగ వైభవంగా సిద్దల కోన తిరునాళ్ళు

నెల్లూరు జిల్లా, ప్రతినిధి శ్రీనివాసులు(శుభోదయం న్యూస్):



సైదాపురం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం సిద్దలకోనలో మూడవ కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని నవకోటి సిద్ధులు విశేష పూల అలంకరణలతో పూజలు అందుకుని భక్తులకు దర్శనమిచ్చారు. వేలమంది భక్తజనం హరహర మహాదేవ శంభో అంటూ సిద్దలకోన ప్రాంతం మొత్తం మారుమ్రోగింది. భక్తజనంతో సిద్ధల కోన కిటకిటలాడింది. భక్తజనానికి దర్శనంతో పాటు సకల సౌకర్యాలు దేవస్థానం కల్పించింది ఈ కార్యక్రమంలో సైదాపురం ఎమ్మార్వో సుభద్ర సిద్దులను దర్శించుకొని పూజలో పాల్గొన్నారు.

# రాష్ట్ర పోలీస్ శాఖలో ఎంపికైన కానిస్టేబుల్ శిక్షణను తక్షణమే ప్రారంభించాలి

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్):



రాష్ట్ర పోలీస్ శాఖలో ఎంపికైన కానిస్టేబుళ్ల శిక్షణను తక్షణమే ప్రారంభించాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏ ఐ వై ఎఫ్ ఏలూరు జిల్లా కో కన్వీనర్ తొర్లపాటి రాజు చింతలపూడి తహసిల్దార్ రికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ శాఖలో 2022 నవంబరులో విడుదలైన కానిస్టేబుల్ పోస్టుల నోటిఫికేషన్ ప్రకారం, ప్రిలిమ్స్, ఫిజికల్ టెస్టులు, మెయిన్స్ మరియు మెడికల్ పరీక్షల వంటి అన్ని దశలు పూర్తయ్యాయి. సుమారు 6,100 మంది యువత ఈ నియామక ప్రక్రియలో విజయవంతమై, పోలీస్ శాఖలో శిక్షణ ప్రారంభం కావాలనే ఆశతో నెలలుగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ నియామక ప్రక్రియ ప్రారంభమై నాలుగేళ్లు గడిచినా ఇప్పటికీ శిక్షణ తరగతులు ప్రారంభం కాలేదు. దీనివల్ల వేలాది మంది యువకుల భవిష్యత్తు అనిశ్చితిలో పడింది. యువకులు మరియు వారి కుటుంబాలు మానసిక, ఆర్థిక ఒత్తిడికి గురవుతున్నారు. అందుచేత అఖిల భారత యువజన సమాఖ్య ఏ ఐ వై ఎఫ్ ఆంధ్రప్రదేశ్ జిల్లా సమితి అభ్యర్థులు తరపున రాష్ట్ర ప్రభుత్వాన్ని క్రింది అంశాలపై దృష్టి సారించమని కోరుతోంది: రాష్ట్ర పోలీస్ శాఖలో ఎంపికైన 6,100 మంది కానిస్టేబుళ్ల శిక్షణ షెడ్యూల్‌ను వెంటనే విడుదల చేయాలి. శిక్షణ కార్యక్రమాలను తక్షణమే ప్రారంభించి, నియామక ప్రక్రియను పూర్తిచేయాలి. ఈ నియామక ప్రక్రియలో జరిగిన అనవసర ఆలస్యాలకు బాధ్యత వహించే అధికారులపై చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో అన్ని ప్రభుత్వ నియామక ప్రక్రియలకు స్పష్టమైన సమయపట్టిక రూపొందించి కచ్చితంగా అమలు చేయాలి ఈ కార్యక్రమంలో మండల నాయకులు నక్క వంశీ పాల్గొన్నారు

# బద్వేలు పట్టణంలో అనుమతులు లేని ప్రైవేట్ ఆసుపత్రులను సీజ్ చేయాలని డిఆర్ఓ కి వినతి. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పెద్దుల్లపల్లి ప్రభాకర్






బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):

కడప జిల్లా బద్వేలు పట్టణంలో అనుమతులు లేని ప్రైవేటు హాస్పిటల్లను సీజ్ చేసి డాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో డి ఆర్ ఓ గారికి అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు పెద్దులపల్లి ప్రభాకర్ వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ........ కడప జిల్లా బద్వేలు పట్టణంలో 50 కి పైగా ప్రైవేట్ హాస్పిటల్లు నిర్వహిస్తున్నప్ప టికీ జిల్లా వైద్యారోగ్యశాఖ నుంచి 9 ప్రైవేట్ ఆసుపత్రులు మరియు ఒక డయాగ్నస్టిక్ సెంటర్ కి మాత్రమే అనుమతులు ఉన్నాయని జిల్లా వైద్య శాఖ అధికారులు నివేదిక ఇచ్చారని ఆయన అన్నారు. మిగతా ప్రైవేటు హాస్పిటలతో పాటు కంటి ఆసుపత్రులు, డెంటల్ హాస్పిటల్లు, ఫిజియోథెరపీ, ఆర్ఎంపి క్లినిక్ లు నిర్వహిస్తూన్నప్పటికీ వైద్యాధికారులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన అన్నారు. ప్రతి హాస్పిటల్లో ల్యాబ్ లు నిర్వహిస్తున్నారని ల్యాబ్ టెస్టులకు సంబంధించి ఏ టెస్టుకు ఎంత డబ్బులు తీసుకుంటున్నారో నోటీస్ బోర్డులు పెట్టాల్సి ఉన్న ఏ ఒక్క హాస్పిటల్లో కూడా పెట్టడం లేదని టెస్టులకు ఇష్టానుసారంగా రోగుల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారని, అదేవిధంగా హాస్పిటల్లో ఓపి 200/- తీసుకుంటుఉండటంతో సాధారణ పేద, మధ్యతరగతి ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్ కి రావాలంటేనే భయపడేలా ప్రైవేట్ హాస్పిటల్ల యాజమాన్యం మందుల పేరుతో, టెస్టుల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. అనుమతులు లేని ప్రైవేటు హాస్పిటల్, కంటి ఆసుపత్రులు, డెంటల్ హాస్పిటల్లు, ఫిజియోథెరపీ, ఆర్ఎంపి సెంటర్లు, ల్యాబ్లు, జిల్లా వైద్యశాఖ అధికారులు విచారణ జరిపి సీజ్ చేసి డాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ బద్వేలు పట్టణ కార్యదర్శి గొల్లపల్లి భరత్ పాల్గొన్నారు....

# వర్షాలకు నష్టపోయిన పంటలను పరిశీలించిన ఉద్యాన శాఖ అధికారి ఆదిరెడ్డి

దోర్నాల మండల, రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్):




ప్రకాశం జిల్లా దోర్నాల మండలం ఇటీవల వచ్చిన మోంథా తుఫాన్ వలన కురిసిన వర్షాల కారణంగా మరియు మరల కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పంటలను యర్రగొండపాలెం ఉద్యాన శాఖ అధికారి ఆదిరెడ్డి ఈరోజు దోర్నాల మరియు పెద్దారవీడు మండలంలోని నల్లగుంట్ల, కొత్తూరు, సానికవరం, మద్దలకట్ట గ్రామాల్లో పర్యటించి పంటల పరిస్థితిని పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. 19:19:19 లేదా 13-0-45 లేదా యూరియా వంటి పోషకాలను పంటపై పిచికారి చేయాలని తెలిపారు. వాలిపోయిన , పడిపోయిన మొక్కలను మట్టి ఎగదోసి చక్కగా నిలబెట్టాలని సూచించారు. ఈ వర్షం వలన భూమిలోని సూక్ష్మ పోషకాలు అందుబాటు లేకుండా పోతాయని కావున రైతులు సూక్ష్మ పోషకాలు మిశ్రమం ఐదు గ్రాములు ఒక లీటర్ నీటికి చొప్పున వారం వ్యవధిలో రెండు మూడు సార్లు పిచికారి చేసుకోవాలని సూచించారు. పొలంలో మీరు నిలవడం వలన వేరు కుళ్ళు మరియు కాండం కుళ్ళు తెగులు ఆశించే అవకాశం ఉంది కాబట్టి కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రాములు లీటర్ నీటికి లేదా రిడోమిల్ 2 గ్రాములు లీటర్ నీటికి చొప్పున కలిపి మొక్కల మొదలు పోయాలని తెలిపారు. రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గడం వలన ఆకుమచ్చ తెగులు బూజు తెగులు ఆశించే అవకాశం ఉందని ఆకుమచ్చ తెగులు నివారణకు మ్యాంకోజెబ్ 2 గ్రాములు లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలని, బూజు తెగులు నివారణకు డైమితోమార్ఫ్ 1.5 గ్రాములు లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. కొమ్ము ఎండు తెగులు ఆశించే అవకాశం ఉంది కాబట్టి ముందు జాగ్రత్త చర్యగా క్యాబ్రియో టాప్ 2 గ్రాములు లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలని తెలిపారు. బొప్పాయి పంటలో అధిక వర్షాల వలన ఆకులు పసుపు రంగులోకి మారడం కాండం కుళ్ళు వంటి లక్షణాలు ఉన్నట్లయితే రిడోమిల్ 2 గ్రాములు లీటర్ నీటికి లేదా ఎలైట్ రెండు గ్రాములు లీటర్ నీటికి చొప్పున కలిపి మొక్క మొదల్లో పోయాలని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులను రాష్ట్ర స్థాయి అధికారులకు తెలియజేస్తున్నామని . వారి ఆదేశాల మేరకు నష్టపోయిన రైతుల వివరాలు సమగ్రంగా పొందుపరచి జిల్లా కలెక్టర్ గారి ద్వారా ప్రభుత్వానికి పంపిస్తామని చెప్పారు.

## మార్కాపురంను జిల్లాగ ప్రకటించాలి కాటమరాజు జిల్లాగా నామకరణం చేయాలి

దోర్నాల మండల, రిపోర్టర్ ఆవులయ్య(శుభోదయం న్యూస్):

ప్రకాశం జిల్లా దోర్నాల మండలం రేపు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా శ్రీశైలాన్ని కలుపుతూ మార్కాపురం జిల్లాగా ప్రకటించాలని, జిల్లాకు కాటమరాజు జిల్లాగా నామకరణం చేయాలని రాష్ట్ర ఉద్య అధ్యక్షులు గుమ్మా యల్లేష్ యాదవ్ డిమాండ్ చేశారు. శ్రీశైలాన్ని మార్కాపురంలో కలపడం ద్వారా జిల్లాకు ఆదాయం ఉంటుందన్నారు. అలాగే కాటమరాజు ప్రకాశం జిల్లాకు చెందిన 13వ శతాబ్దపు యోధుడు, దీనికి సంబంధించిన అనేక కథలు, శాసనాలు జిల్లాలో ఉన్నాయి. ఆయన ముఖ్యంగా కనిగిరిని పరిపాలించాడని చెబుతారు. కనిగిరి కోట, బావులు ఆయనతో ముడిపడి ఉన్నాయి. ప్రస్తుతం కూడా ఆయన పేరు మీద తిరునాళ్ల జరుగుతాయి. కావున చారిత్రక ప్రాధాన్యత కలిగిన కాటమరాజు పేరును జిల్లాకు



నామకరణం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# 12 వ తేది వైఎస్సార్సీపీ ర్యాలీలను జయప్రదం చేయండి

**కోటి సంతకాలతో ప్రభుత్వం కళ్ళు తెరిపించుదాం...**

ప్రకాశం జిల్లా, (శుభోదయం న్యూస్):

వైఎస్సార్ సీపీ అధినేత జగనన్న పిలుపుతో మెడికల్ కాలేజీ లు ను ప్రైవేట్ పరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ జరుగుతున్న కోటి సంతకాల ఉద్యమం విజయవంతం కోసం 12 వ తేది అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో తలపెట్టిన ర్యాలీ ని జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్ ను నాయకులు ఆవిష్కరణ చేశారు. కోటి సంతకాలు సేకరణ లో భాగంగా ప్రతి నియోజకవర్గం లో 60 వేలు కు తగ్గకుండా సంతకాలు సేకరణ చేయాలని పిలుపిచ్చారు.17 మెడికల్ కాలేజీలను చంద్రబాబు సర్కార్ దురాశతో ప్రైవేట్ పరం చేయాలనుకోవడం దుర్మార్గపు చర్య అని, పేద కుటుంబాల నుండి కూడా డాక్టర్లు రావడానికి అవకాశం కల్పిస్తూ జగనన్న దూరదృష్టి తో మెడికల్ కాలేజీ లు తీసుకొస్తే, వాటిని చంద్రబాబు సర్కార్ కాసులకు కక్కుర్తి పడి ప్రైవేట్ పరం చేయడం ఆపేయాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్సీపీ కోటి సంతకాల సేకరణ జరిపి గవర్నర్ కు నివేదించాలని కార్యక్రమం చేపట్టడం జరిగిందని, ప్రజలకు అవగాహన కోసం 12 వ తేది అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో చేపట్టిన ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. సంతనూతలపాడు మండల పార్టీ అధ్యక్షులు దుంపా చెంచి రెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ పరిశీలకులు బొట్లా రామారావు, నాయకులు దుంపా యల్లమందా రెడ్డి, ఎంపీటీసీ షేక్ రహంతుల్లా, జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దుంపా అజయ్ రెడ్డి జిల్లా వాలంటీర్ విభాగం కార్యదర్శి తన్నీరు ఆంజనేయులు, మండల యూత్ ఉపాధ్యక్షులు కుంచాల ఆంజనేయులు, తన్నీరు మోహనరావు, ఆడకా వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ దే

**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్ని నాటకాలు ఆడినా జూబ్లీహిల్స్ ఓటర్లు ఎవరికి ఓటు వేయాలో ముందే నిర్ణయించుకున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్యం, డబ్బును విచ్చలవిడిగా పంపిణీ చేస్తోందని ఆయన ఆరోపించారు. లక్షకు పైగా చీరలు, మిక్సీలను ఓటర్లకు ఎరగా వేస్తోందని అన్నారు. ఈ మేరకు పార్టీ నాయకులతో కలిసి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని కలిసి ఫిర్యాదు చేశారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ, అన్ని వీడియో, ఫొటోల ఆధారాలను ఎన్నికల సంఘానికి అందజేసినట్లు తెలిపారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఈసీని కోరినట్లు చెప్పారు. సీ–విజిల్ యాప్‌లోనూ ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఫిర్యాదు చేసినప్పటికీ కొందరు పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఓటర్లు అధికార పార్టీకి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని హరీశ్ రావు అన్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడానికే సైన్స్ ఫెయిర్

**పాఠశాల ప్రిన్సిపల్ చౌకి రమేష్**

**సాయి జీనియస్ హై స్కూల్ లో సైన్స్ ఫెయిర్ కార్యక్రమం**



**కోరుట్ల :** విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడానికి సైన్స్ ఫెయిర్ దోహదపడతా యని పలువురు వక్తలు పేర్కొన్నారు.సోమవారం కోరుట్ల పట్టణంలోని సాయి జీనియస్ హై స్కూల్ లో ఘనంగా సైన్స్ ఫెయిర్ (లెర్నర్స్ లీడ్ కాన్ఫరెన్స్ - 2025) నిర్వహిం చారు.ఈ సంధర్భంగా విద్యార్థులు సైన్స్, సోషల్,లాంగ్వేజ్ విభాగాల్లో సృజనాత్మక మోడళ్లను, ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థుల ప్రతిభ,ఆవిష్కరణా తపన, ఆలోచనా శక్తి అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ చౌకి రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్, సోషల్ పట్ల ఆసక్తి పెంపొందించేం దుకు సృజనా త్మకతను వెలికి తీయడానికి ఎంతో దోహదపడ తాయన్నారు. ఈ ఫెయిర్ ద్వారా పిల్లలు ప్రతిభను ఆత్మవిశ్వాసంతో ప్రదర్శించే అవకాశాన్ని పొందారని చౌకి రమేష్ తెలిపారు. పిల్లలు రూపొందించిన ప్రయోగాలు సందర్శకుల ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రాజెక్టు లు ప్రదర్శనల కు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

## 100 కోట్ల భూ కబ్జాపైవేగవంతంగా విచారణ పూర్తి చేయాలి

**మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత**

**జగిత్యాల :** జిల్లా కేంద్రమైన జగిత్యాల పట్టణంలో సంచలనంగా మారిన 100 కోట్ల భూకబ్జాపై వేగవంతంగా విచారణ జరపాలని జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత -సురేష్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. జగిత్యాల పట్టణంలో గత వారం, పది రోజులుగా జరుగుతున్న 100 కోట్ల భూకబ్జా అంశంపై విచారణ వేగవంతం చేస్తూ, జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలో గల సర్వే నెంబర్ 138తో పాటుగా, ఆ భూమిని అనుకోని చుట్టూ ఉన్న సర్వే నెంబర్ సర్వే నెంబర్ లలో భూమి అన్యాక్రతం అయినట్లుగా ఆరోపణలు, వాటి ఆధారంగా పత్రికలు, మీడియాలో వస్తున్న వార్త కథనాల నేపథ్యంలో జిల్లా అధికారం యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.ఇదే స్థలం అనుకోని అనేక వ్యాపార, వాణిజ్య స్థలాలు సైతం ఉన్నందున నిష్పక్షపాత విచారణ జరిపి, ప్రభుత్వంకు సంబంధించిన భూమి దురాక్రమణకు గురైనట్లయితే వెంటనే స్వాదీనపరిచ్చుకు నేలా చర్యలు చేపట్టాలని జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత- సురేష్ భారత రాష్ట్ర సమితి పక్షాన సోమవారం నాడు జిల్లా కలెక్టరేట్ లో జరిగే ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు.

## బ్రహ్మంగారి మఠం పోలీస్ స్టేషన్ లోని రికార్డులు తనఖీ రికార్డులను సక్రమంగా ఉంచాలి





**- మైదుకూరు డిఎస్ పి రాజేంద్రప్రసాద్**

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):

బ్రహ్మంగారి మఠం లోని పోలీస్ స్టేషన్ ను మైదుకూరు డి ఎస్ పి రాజేంద్రప్రసాద్ నేడు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.సోమవారం బ్రహ్మంగారి మఠం పోలీస్ స్టేషన్ నందు గత మూడు సంవత్సరాల రికార్డులను ఆయన పరిశీలించారు. ఎస్ ఐ శివప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ వెంకటన్న , రైటర్ వెంకటరమణ మరియు పోలీసు సిబ్బందికి పలు సూచనలు,సలహాలు తెలియజేశారు. రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, తప్పులు లేకుండా రికార్డులను రాయాలని, కేసులు పెండింగ్ లేకుండా చూడాలని ఆయన సూచించారు. పోలీస్ స్టేషన్ లోని రికార్డుల గది, ఎస్ ఐ గది, ఖైదీల గది, కంప్యూటర్ గది, స్టేషన్ పరిసరాలను పరిశీలించి వారికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మైదుకూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జె.శివ శంకర్ యాదవ్, ఎస్ ఐ శివప్రసాద్ పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్తీక మాసం సందర్భంగా శ్రీ విశ్వేశ్వర స్వామి దేవస్థానానికి పోటెత్తిన భక్తులు





ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్):

ఏలూరు జిల్లా కార్తీక మాసం సందర్భంగా పోలవరం మండలం పట్టిసీమ గోదావరి మధ్యన వెలసిన శ్రీ వీరేశ్వర స్వామి దేవస్థానం నందు సోమవారం వెయ్యి మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి, అన్న ప్రసాదాలు స్వీకరించారని ఆలయ కార్యదర్శి సిహెచ్ వి లక్ష్మి పేర్కొన్నారు.

## ఎం ఎస్ ఎం ఈ పార్క్ ప్రారంభోత్సవాన్ని జయప్రదం చేయండి

**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభోత్సవం**

**మాజీ ఏఎంసీ చైర్మన్ దారపునేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు బైరెడ్డి జయరామి రెడ్డి పిలుపు**

పామూరు, మండల రిపోర్టర్ - రమేష్ (శుభోదయం న్యూస్):



ప్రకాశం జిల్లా పీసీపల్లి మండలం లక్ష్మక్కపల్లి పంచాయతీ పరిధిలోని లింగన్నపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఎం ఎస్ ఎం ఈ పార్క్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ప్రారంభిస్తారని మాజీ కనిగిరి ఏఎంసీ చైర్మన్, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు బైరెడ్డి జయరామి రెడ్డి సోమవారం సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న ఈ నిర్ణయంతో స్థానికంగా ఉండే నిరుద్యోగులకు భారీ స్థాయిలో ఉద్యోగాలు లభించి ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని హర్షం వ్యక్తం చేశారు. కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కృషితో వెనుకబడిన ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఎం ఎస్ ఎం ఈ పార్క్ ద్వారా చిన్న, మధ్య తరహా పరిశ్రమలు వేగంగా అభివృద్ధి చెందుతాయి. స్థానిక యువతకు విస్తృతంగా ఉద్యోగావకాశాలు లభిస్తాయి అని పేర్కొన్నారు. ఈ మహత్తర కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రజలు, కార్యకర్తలు, నాయకులు, కే ఎస్ ఎస్ సభ్యులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఇద్దరు నాయకులు పిలుపునిచ్చారు.

## మండలంలో 11 ధాన్యం కొనుగోలు కేంద్రాలు అందుబాటులోకి తెచ్చిన ఏ ఓ బి శివశంకర్

చాట్రాయి, రిపోర్టర్ చంద్రశేఖర్(శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా చాట్రా యి మండలంలో 2025 కు ఖరీఫ్ సీజన్ సంబం ధించి రైతు సేవ కేంద్రాల ద్వారా మండలములో 11 ధాన్యం కొనుగోలు కేంద్రాలుఅందుబాటులో ఉంచడం జరిగిందని మండల వ్యవసాయాధికారి డి శివశంకర్ తెలిపారు. వరి పండించిన రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తేమశాతం పరీక్షించు కొనిన పిదప గోనెసంచు లు పొంది ధాన్యం కాటా వేయించుకోవాలని తెలిపారు. సోమవారం చాట్రాయి, బుగురుగూడెం, ఆరుగొలనుపేట గ్రామాల్లో ధాన్యం తేమశాతం పరీక్షించటం జరిగిందని అన్నారు. ఇప్పటివరకు 3 వేల గోనెసంచులను రైతులకొరకు రైతు సేవ కేంద్రాల వద్ద అందు బాటులో ఉంచామని తెలియ జేశారు. రైతు సేవ కేంద్రాల వద్ద టెక్నికల్ సిబ్బంది ధాన్యం నాణ్యతా ప్రామాణికల ప్రకారం కల్లాల్లోని ధాన్యాన్ని పరిశీలించి ఆ గ్రామ విఏఏ ద్వారా షెడ్యూల్ ప్రకారం కాటావేయించడం జరుగుతుందన్నారు. రైతు సేవ కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతుకు తన ఆధార్ అను సంధానం బ్యాంకుకు నేరుగా డబ్బులు జమచేయడం జరుగుతుందన్నారు. కాబట్టి రైతులు ప్రభుత్వం కల్పించిన గరిష్ట ఎం ఎస్ పి ధర ఏ గ్రేడ్ రకమునకు ఒక క్వింటాకు 2389 రూపాయలు,కామన్రకమునకు క్వింటాధాన్యం 2369 రూపాయలు పొందాలని తెలియజేశారు. సోమవారం చనుబండ నరసింహారావుపాలెం మరియు పోతనపల్లి గ్రామాల్లో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## రైతు సంఘం జిల్లా మహాసభలో 17 తీర్మానాలు రైతాంగ సమస్యల పరిష్కారానికి పిలుపు

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం, రిపోర్టర్ కిషోర్ బాబు(శుభోదయం న్యూస్):



జంగారెడ్డిగూడెంలో చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు వెంటనే పూర్తి చేసి మెట్ట ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలని,మొంథా తుఫాను నష్ట పరిహారాలు చెల్లించాలని, నేవీ ఆయుధ డిపో పేరుతో జీలుగుమిల్లి మండలం వంకవారిగూడెం లో బలవంతపు సేకరణ ఆపాలని,పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా 23వ మహాసభ డిమాండ్ చేసింది. ప్రజాసంఘాల కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా మహాసభలో నూతనంగా ఎన్నికైన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు అధ్యక్షతన నిర్వహించారు. మహాసభలో ఆమోదించిన 17 తీర్మానాలను, నూతన జిల్లా కమిటీ వివరాలను ప్రకటించారు.ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్లు నిర్మాణం చేయాలన్నారు. కేరళ తరహాలో ధాన్యానికి మద్దతు ధర కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం క్వింటాల్ ధాన్యానికి రూ.500 బోనస్ ప్రకటించాలని కోరారు. పాలకు గిట్టుబాటు ధర కల్పించి పాడి రైతులను ఆదుకోవాలన్నారు. రైతులు వద్ద ఉన్న లో గ్రేడ్ వర్జీనియా పొగాకు కనీస ధర కల్పించి కొనుగోలు చేయాలన్నారు. పెదవేగి ఆయిల్ ఫెడ్ కర్మాగారం ప్రైవేటీకరణ ఆపాలన్నారు. కోకో గింజలకు అంతర్జాతీయ మార్కెట్ ధరను అనుసంధానిస్తూ ఫార్ములా రూపొందించి ధర ప్రకటించాలని, రాష్ట్ర కోకో బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్న సీడ్ కంపెనీలు రైతులకు అగ్రిమెంట్స్ ఇచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. పత్తి కొనుగోలుకు సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, క్వింటా పత్తికి రూ. 10వేలు మద్దతు ధర ప్రకటించాలన్నారు. కౌలు రైతు లందరికీ గుర్తింపు కార్డులు ఇచ్చి పంట రుణాలు, నష్టపరిహారాలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. కృష్ణా గోదావరి డెల్టాల ఆధునీకరణ పనులు చేసి పంట ముంపు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. కొల్లేరును ఐదు నుండి మూడవ కాంటూరు కు కుదించి కొల్లేరు రైతాంగ సమస్యలు పరిష్కరించాలన్నారు. ట్రంపు సుంకాల నుండి ఆక్వా రైతులను కాపాడాలన్నారు. రైతు సంఘం మహాసభలో చేసిన తీర్మానాలకు అనుగుణంగా జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టనున్నట్లు చెప్పారు.రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబు మాట్లాడుతూ రైతు సంఘం జిల్లా మహాసభ ను విజయవంతం చేసిన రైతాంగానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా 23వ మహాసభలో 24 మందితో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. జిల్లా నూతన అధ్యక్షులుగా కట్టా భాస్కరరావు, జిల్లా కార్యదర్శిగా కె. శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులుగా సిరి బత్తుల సీతారామయ్య, కోర్స జలపాలు, జిల్లా సహాయ కార్యదర్శులుగా బొడ్డు రాంబాబు, కోన శ్రీనివాసరావు మరో 18 మందితో నూతన జిల్లా కమిటీ ఎన్నిక జరిగింది. భవిష్యత్తులో జరిగే అన్ని రైతు ఉద్యమాలలో రైతాంగం పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు.

## నిర్మాణాత్మక కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న వినియోగదారుల సమాఖ్య

**సీసీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి**

**హైదరాబాద్ :** వివిధ దశలలో వినియోగదారులలో చైతన్యం పెంచేందుకు భారత వినియోగదారుల సమాఖ్య (సిసిఐ) నిర్మాణాత్మక కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నదని, దీనిలో భాగంగా సిసిఐ జోనల్, జిల్లా స్థాయిల్లో విస్తరణ చేస్తున్నదని సీసీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి అన్నారు. హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రెడ్ క్రాస్ భవన్ లో సీసీఐ రాష్ట్ర అధ్యక్షులు మామిడి భీమ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి చక్రపాణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వినియో గదారుల పక్షాన నిలబడి వారికి అండగా రూపొందించబడిన చట్టాలు బ్యూరోక్రాట్లు, వ్యాపార ఉత్పత్తిదారుల అజమాయిషితో నీరుగారిపోతున్నాయన్నారు. జాతీయ స్థాయిలో వినియోగదారుల ఉద్యమ ప్రతినిధులకు నాయకత్వం వహిస్తున్న సిసిఐ చట్టాల రూపకల్పనలో కీలక భూమిక నిర్వహించాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. గ్రామీణ స్థాయి నుంచి రాజధాని వరకు వివిధ స్థాయిలో ఉన్న వినియోగదారుల సమస్యలను గుర్తించి వారి పక్షాన పోరాడుతున్న క్రమంలో వినియోగదారుల సమస్యల పరిష్కారానికి మరింత చేయూతనిచ్చేందుకు సీసీఐ జోనల్ ఇన్చార్జిల నియామకం చేపట్టిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఐదు జోన్లను ఏర్పాటు చేసి సీనియర్ వినియోగదారుల ఉద్యమ ప్రతినిధులను, సీసీఐకి రాష్ట్రస్థాయిలో ప్రాతినిధ్యం వహిస్తున్న వారితో ఏర్పాటుచేసిన కమిటీలను సిసిఐ రాష్ట్ర అధ్యక్షులు మామిడి భీమిరెడ్డి ప్రకటించారు. నెలాఖరుకల్లా జిల్లా స్థాయిలో సిసిఐ ప్రతినిధుల ఎంపిక పూర్తి చేయాలని నిర్దేశించారు. ఈ సమావేశంలో సిసిసి సెక్రటరీ జనరల్ మొగిలిచర్ల సుదర్శన్, సీసీఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ హరిప్రియ రెడ్డి, సీసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుప్రభ హత్వర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్, రావుల రంజిత్ కుమార్, సందు ప్రవీణ్, కార్యదర్శులు శ్రీధర్ రెడ్డి , ప్రవీణ, రంగన్న, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓటీటీలో రూ.100 కోట్ల సినిమా.. ఈ వారంలోనే డ్యూడ్ స్ట్రీమింగ్



దీపావళికి రిలీజైన అన్ని సినిమాలు ఓటీటీ డేట్ ఇచ్చేశాయి. కిరణ్ అబ్బవరం 'కె-ర్యాంప్' నవంబర్ 15న ఆహాలో రిలీజ్ అవుతున్నట్లు ప్రకటించారు. సిద్ధు జొన్నలగడ్డ 'తెలుసు కదా' మూవీ నవంబర్ 14న నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలవుతున్నట్లు అధికారికంగా వెల్లడించారు. ఇక దీపావళి రేసులో బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన 'డ్యూడ్' సినిమా ఓటీటీ డేట్ మాత్రం అనౌన్స్ చేయకుండా అభిమానులను సస్పెన్స్‌లో ఉంచారు. ఈ వారమే ఓటీటీలో ఈ సస్పెన్స్‌కు తెర దించుతూ ఎట్టకేలకు డ్యూడ్ ఓటీటీ రిలీజ్ డేట్ ప్రకటించారు. నవంబర్ 14న నెట్‌ఫ్లిక్స్‌లో రానుందంటూ ఎక్స్ వేదికగా పోస్టర్ రిలీజ్ చేశారు. తెలుగుతో పాటు తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో డ్యూడ్ అందుబాటులోకి రానుందని వెల్లడించారు. డ్యూడ్ విషయానికి వస్తే.. ప్రదీప్ రంగనాథన్, మమితా బైజు ప్రధాన పాత్రలు పోషించారు. శరత్‌కుమార్ కీలక పాత్రలో నటించగా కీర్తి శ్వరన్ దర్శకుడిగా పరిచయమయ్యాడు. మైత్రీమూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మించారు. ఈ సినిమా అక్టోబర్ 17న తెలుగు, తమిళ భాషల్లో విడుదల కాగా ఈజీగా రూ.100 కోట్లు రాబట్టింది. డ్యూడ్ కథేంటంటే.. గగన్ (ప్రదీప్ రంగనాథన్).. ఆముద (నేహా శెట్టి)ని ప్రేమిస్తాడు. కానీ మరొకరిని పెళ్లి చేసుకుంటుంది. గగన్‌ను అతడి మేనమామ (శరత్ కుమార్) కూతురు కుందన (మమిత బైజు) ప్రేమిస్తుంది. కానీ, ఆమె పెళ్లి ప్రపోజల్‌ను గగన్ రిజెక్ట్ చేస్తాడు. కొంతకాలానికి ఆమెనే పెళ్లాడాలనుకున్న టైమ్‌కు కుందన పార్థు (హృదయ్)తో ప్రేమలో ఉంటుంది. అయినప్పటికీ గగన్-కుందనకే పెళ్లి జరుగుతుంది. వీళ్ల పెళ్లికి కారణమేంటి? తర్వాత కలిసున్నారా? లేదా? అనేది ఓటీటీలో చూసేయండి..



## రవితేజ కొత్త మూవీ సంక్రాంతికి రిలీజ్

గత కొన్నేళ్లుగా హీరో రవితేజ సినిమాలైతే చేస్తున్నాడు గానీ హిట్ అనేది లేకుండా పోయింది. వారం పదిరోజుల క్రితం 'మాస్ జాతర' అంటూ వచ్చాడు. యధావిధిగా ఇది కూడా ఫ్లాప్ అయింది. ఇప్పుడు మరో కొత్త మూవీని సిద్ధం చేశాడు. దీనికి 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' అనే టైటిల్ ఫిక్స్ చేయడంతో పాటు గ్లింప్స్ కూడా రిలీజ్ చేశారు. నేను శైలజ, ఉన్నది ఒకటే జిందగీ లాంటి సినిమాలతో ఆకట్టుకున్న కిశోర్ తిరుమల.. రవితేజ కొత్త చిత్రానికి దర్శకుడు. గ్లింప్స్ చూస్తుంటే కామెడీగా బాగానే ఉంది. రామసత్యనారాయణ (రవితేజ)ని అతడి జీవితంలోని ఇద్దరు ఆడోళ్లు రెండు ప్రశ్నలు అడుగుతారు. ఇంతకీ ఆ ప్రశ్నలేంటి? వాటికి ఎవరూ ఎందుకు సమాధానం చెప్పలేకపోయారనేదే స్టోరీలా అనిపిస్తుంది. 'నా జీవితంలోని ఇద్దరు ఆడవాళ్లు రెండు ప్రశ్నలు అడిగారు.. సమాధానం కోసం చాలా ప్రయత్నించారు. గూగుల్, చాట్ జీపీటీ, జెమినీ, ఏఐ.. ఇలా అన్నింటినీ అడిగారు. బహుశా వాటికి పెళ్లి కాకపోవడం వల్ల ఆన్సర్ చెప్పలేకపోయాయేమో' అని రవితేజ చెప్పిన డైలాగ్స్ ఫన్నీగా ఉన్నాయి. ఇందులో ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతి హీరోయిన్లు. భీమ్స్ సంగీతమందించాడు. వచ్చే సంక్రాంతికి మూవీని థియేటర్లలో రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. గ్లింప్స్ చూస్తుంటే ఈసారి రవితేజ హిట్ కొడతాడేమో అనిపిస్తుంది.

## క్రిస్మస్‌కి థియేటర్లలోకి 'దండోరా'




కలర్ ఫోటో, బెదురులంక 2012 సినిమాలని నిర్మించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ నుంచి వస్తున్న లేటెస్ట్ సినిమా 'దండోరా'. మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం షూటింగ్ జరుగుతోంది. ఈ క్రమంలోనే విడుదల తేదీని ప్రకటించారు. క్రిస్మస్ సందర్భంగా డిసెంబరు 25న మూవీ థియేటర్లలోకి వస్తుందని నిర్మాతలు ప్రకటించారు. అగ్ర వర్ణాలకు చెందిన అమ్మాయిలు ప్రేమించి పెళ్లి చేసుకున్నా, అగ్ర వర్ణాలకు ఎదురు తిరిగినా ఎలాంటి దౌర్జన్యకాండ జరుగుతున్నాయనే అంశాన్ని ఆధారంగా చేసుకుని 'దండోరా' సినిమా తీశారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో ఆచారాలు, సాంప్రదాయాలను ఆవిష్కరిస్తూ దీన్ని తెరకెక్కించారు. శివాజీతో పాటు నవదీప్, బిందు మాధవి తదితరులు నటించారు. బిందుమాధవి ఇందులో వేశ్య పాత్రలో కనిపించనుంది.



## నవంబర్ మూడో వారం "ది రాజా సాబ్" రిలీజ్!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, దర్శకుడు మారుతి తెరకెక్కిస్తున్న హారర్-కామెడీ "ది రాజా సాబ్" చిత్రం పై అంచనాలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఈ సినిమా నుండి ఫస్ట్ సింగిల్ ఎప్పుడు వస్తుందన్న దానిపై అభిమానుల మధ్య పెద్ద చర్చ జరుగుతోంది. దీనిపై చివరికి నిర్మాత ఎస్‌కేఎన్ స్పందించి క్లారిటీ ఇచ్చారు. ఎస్‌కేఎన్ వెల్లడించిన వివరాల ప్రకారం, ఫస్ట్ సింగిల్ విడుదలలో ఆలస్యం రావడానికి కారణం ఉత్తర భారత, తెలుగు మార్కెటింగ్ టీమ్‌ల మధ్య చర్చలు అని చెప్పారు. మొదటగా 'రెబెల్ సాబ్' అనే ఎనర్జిటిక్ సాంగ్‌ను ముందుగా విడుదల చేయాలని అనుకున్నా, ఉత్తర భారత పంపిణీదారులు మాత్రం ముందుగా మెలోడి సాంగ్ రిలీజ్ చేయాలని సూచించారని తెలిపారు. ఈ భిన్నాభిప్రాయాల వల్లే చిన్న ఆలస్యం జరిగిందని అన్నారు. దక్షిణ భారత మార్కెట్లో సాధారణంగా లిరికల్ వీడియోలు మాత్రమే రిలీజ్ చేసి, పూర్తి సాంగ్ వీడియోలను థియేటర్స్‌లో చూపిస్తారని, కానీ ఉత్తర భారత మార్కెట్లో మాత్రం పూర్తి వీడియో సాంగ్స్ ముందుగానే విడుదల చేస్తారని ఎస్‌కేఎన్ వివరించారు. ఇందుకే ఆలస్యం జరిగుతుందని తెలియజేశారు. "ది రాజా సాబ్"లో ఐటెమ్ సాంగ్ ఉండదని, అయితే ఒక పాపులర్ హిందీ సాంగ్‌ను రీమిక్స్ వెర్షన్‌గా తీస్తున్నామని నిర్మాత తెలిపారు. ప్రతి సాంగ్ రిలీజ్ మధ్య 10%-%14 రోజుల గ్యాప్ ఇస్తారని, ఇలా చేయడం వల్ల ప్రేక్షకులు ప్రతి సాంగ్‌ను మంచి మ్యూజిక్ అనుభవంతో ఆస్వాదించగలరని చెప్పారు. ఎస్‌కేఎన్ ప్రకారం, ఫస్ట్ సింగిల్ నవంబర్ మూడో లేదా నాలుగో వారంలో విడుదల కానుంది. ఆ తర్వాత సినిమా ప్రమోషన్లు డిసెంబర్ చివరి వరకు కొనసాగుతాయి. ఈ క్రమంలో "ది రాజా సాబ్" ను 2026 జనవరి 9న, సంక్రాంతి సీజన్‌లో గ్రాండ్‌గా రిలీజ్ చేయడానికి టీమ్ సన్నాహాలు చేస్తోంది. మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. మొత్తానికి, "ది రాజా సాబ్" ఫస్ట్ సింగిల్‌పై ఉన్న ఆసక్తి మరింత పెరిగింది. నిర్మాత ఎస్‌కేఎన్ ఇచ్చిన తాజా అప్‌డేట్‌తో అభిమానులు ఊరట చెందారు. మెలోడి సాంగ్ రూపంలో రాబోయే ఈ ఫస్ట్ సింగిల్, ప్రభాస్ మ్యూజిక్ జర్నీకి కొత్త ఛాప్టర్‌గా నిలిచే అవకాశముంది.



## రొమాంటిక్‌గా శర్వానంద్ బైకర్ లుక్.. లాంచ్ టైం ఫిక్స్

అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ నటిస్తున్న చిత్రం బైకర్ శర్వా36 ప్రాజెక్టుగా వహిస్తున్న ఈ చిత్రంలో మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మీరు బైకర్ స్పీడ్ ఎలా ఉందో చూశారు. ఇక ఇప్పుడు ప్రెప్పీ మెలోడీ టైం వచ్చేసిందంటూ.. ఫస్ట్ సింగిల్ ప్రోమో అప్‌డేట్ లుక్ విడుదల చేశారు. హెల్మెట్ పెట్టుకున్న హీరోయిన్‌తో రొమాంటిక్ మూడ్‌లో ఉన్న శర్వానంద్ స్టిల్ సాంగ్‌పై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ పాట ప్రోమోను నవంబర్ 11న లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు. గిబ్రాన్ మ్యాజికల్ ఆల్బమ్‌ను రెడీ చేస్తున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. ఇప్పటికే విడుదల చేసిన గ్లింప్స్.. ఇక్కడ ప్రతీ బైకర్‌కు ఓ కథ ఉంటుంది. సమయంతో పోరాడే కథ.. చావుకు ఎదురెళ్లే కథ.. అంటూ సాగే వాయిస్‌తో ఓవర్‌తో మొదలైన గ్లింప్స్ బైక్ రేసుతో సాగుతుంది. ఏం జరిగినా పట్టువదలని మొండోళ్ల కథ అంటూ బైక్ రేసింగ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చేస్తుంది. మీ హెల్మెట్లను పట్టుకోండి.. రైడ్ వైల్డ్‌గా ఉండబోతుంది.. గూస్‌బంప్స్ తెప్పించే అడ్వెంచరస్ రైడ్‌కు సిద్ధంగా ఉండండి.. అంటూ శర్వానంద్ టీం ఇప్పటికే బైకర్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేస్తుంది. ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్‌లో వంశీ కృష్ణారెడ్డి, ఉప్పలపాటి ప్రమోద్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. బైకర్‌లో డాక్టర్ రాజశేఖర్ శర్వానంద్ తండ్రి పాత్రలో కనిపించనుండగా బ్రహ్మాజి, అతుల్ కులకర్ణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి గిబ్రాన్ సంగీతం అందిస్తున్నాడు.